RNI Reg-No. APTEL/2005/15854

# నేటి మనదేశమ్

తెలుగు దినపత్రిక

NETIMANADESAM TELUGU DAILY

Simultaneously published from Visakhapatnam, Vijayawada, Tirupati & Hyderabad

Website : https://netimanadesam.com/

సంపుటి : 21 సంచిక : 18 విశాఖపట్నం సంపాదకులు : కె.ఎస్.రంగశాయి శనివారం 21-02-2026 పేజీలు :8 వెల : రూ.1-00

# ఏఐ సదస్సులో పలు సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్న ఏపీ ప్రభుత్వం



- భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు
- కంప్యూటింగ్ పరకరాలకు క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన
- డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా దృష్టి
- స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి పారిశ్రామిక క్లస్టర్లు
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు





**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 :** అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు సమీప భవిష్యత్‌లో వస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు.ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడిటెక్ పార్క్‌లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని వివరించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటమ్ - ఏఐ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో సీఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా తమ ప్రభుత్వం దృష్టి సారిస్తోందని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించటంతో పాటు.. క్వాంటం ఎకో సిస్టంను తీర్చిదిద్దుతున్నామని వివరించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న కృత్రిమ మేథస్సు ద్వారా పోటీతత్వం అంశంపై జరుగుతున్న రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు సీఎం చంద్రబాబు హాజరై.. తన అభిప్రాయాలను పంచుకు న్నారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి పాల్గొన్నారు. సమీప భవిష్యత్‌లో అమరావతి తరువాయి 2లో..

## ఆల్ ఇండియా పోలీస్ సౌత్ జోన్ టి20 క్రికెట్ ప్రారంభం

- పోలీస్ క్రీడలు ప్రారంభించిన హోంమంత్రి అనిత - పని ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయని వెల్లడి






**అమరావతి, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** అమరావతిలోని మంగళగిరి 6వ బెటాలియన్ ఏపీఎస్పీ వేదికగా జరిగిన రెండవ ఆల్ ఇండియా పోలీస్ సౌత్ జోన్ టి20 క్రికెట్ టోర్నమెంట్‌ను ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజా భద్రత కోసం 24 గంటలు శ్రమించే మన పోలీసు సోదరు లకు మానసిక ఉల్లాసం మరియు ఐక్యతను పెంపొందించడానికి ఇటువంటి క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సుమారు 6 రాష్ట్రాల నుండి వచ్చిన 10 జట్లకు శుభాకాంక్షలు తెలుపుతూ.. క్రీడల్లో గెలుపోటముల కంటే క్రీడా స్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మన అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్న తరుణంలో, ఇలాంటి జాతీయ స్థాయి క్రీడా కార్యక్రమాలు ఇక్కడ జరగడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఫిబ్రవరి 20 నుండి 24 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది.

## వైఎస్ జగన్ కలిసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు



**తాడేపల్లి, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** అక్రమ కేసులో అరెస్ట్ అయ్యి.. బుధవారం బెయిల్‌పై విడుదలైన అంబటి రాంబాబు నేడు తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. తనపై టీడీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు, టీడీపీ రౌడీ మూకలు తన ఇంటిని ధ్వంసం చేసిన తీరు, హత్యా యత్నం, పోలీసుల నిర్లిప్త వైఖరి, కొంతమంది పోలీసు అధికారుల అత్యుత్సాహం వంటి అంశాలను వైఎస్ జగన్‌కు వివరించారు. తప్పుడు కేసులపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చట్టపరంగా ఎదుర్కొందా మని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. అధికార పార్టీకి ఒత్తాసు పలుకుతూ వ్యవహరిస్తున్న కొంతమంది పోలీసు అధికారుల తీరును జగన్ తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజల పక్షాన, ప్రజల తరుపున చేస్తున్న పోరాటంలో ఎదురయ్యే ఆటంకాలు, వేధింపులు ధీటుగా ఎదుర్కొని ప్రజ లకు అండగా నిలుద్దామని, పార్టీ నాయకులు, క్యాడర్ ఆందోళన తరువాయి 2లో..

## గోదావరి పుష్కరాలకు భారీగా ఏర్పాట్లు



నది కాలుష్యం కాకుండా కాపాడుతాం
అసెంబ్లీలో మంత్రి
నిమ్మల రామానాయుడు వెల్లడి

వార్త.. 2 లో

## వైకాపా ఎమ్మెల్సీలు క్షమించరాని పాపం చేశారు

### మంత్రి లోకేశ్



**అమరావతి, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** వైకాపా ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. చెప్పులు వేసుకొని దేవుడి ఫొటోతో సభలోకి వెళ్లినట్లు సాక్ష్యం చూపించగలరా అని బొత్స సవాల్ విసరగా.. స్పందించిన నారా లోకేశ్ ఎక్స్‌లో తాజాగా ఓ వీడియోను పోస్టు చేశారు. చెప్పులు, బూట్లు వేసుకొని దేవుడి ఫొటో పట్టుకెళ్లిన ఫొటోలు, వీడియోను తరువాయి 2లో..

## ఇంటర్ పరీక్షల నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు

- ఇంటర్ పరీక్షల నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు
- అధికారులతో సమీక్షించిన జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి
- ఫిబ్రవరి 23 నుంచి 85 కేంద్రాల్లో థియరీ పరీక్షలు ప్రారంభం
- హాజరుకానున్న 81వేల మంది విద్యార్థులు



**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 :** ఫిబ్రవరి, మార్చి నెలల్లో వేర్వేరు తేదీల్లో జరగనున్న ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం తన ఛాంబర్ లో ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు. ప్రతీ పరీక్షా కేంద్రానికి ఒక ఛీఫ్ సూపరింటిండెంట్, సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని పరీక్షా పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలని, నిరంతర విద్యుత్ సరఫరా, హైస్పీడ్ నెట్ సదు పాయం ఉండాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకొనే విధంగా అదనపు బస్సులను నడపాలని ఆర్‌టిసి అధికారులకు సూచించారు. అన్ని కేంద్రాల వద్దా తాగునీటి సదుపాయం కల్పిం చాలని, పరిశుభ్రతా చర్యలు చేపట్టా లన్నారు. ముందుగా ఆయా తరువాయి 2లో..

## వేసవి రద్దీ.. డేటా ఆధారిత ప్రణాళికతో మెరుగైన సౌకర్యాలు: తితిదే అదనపు ఈవో



**ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** వేసవిలో తిరుమలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. డేటా ఆధారిత ప్రణాళికతో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించ నున్నట్లు చెప్పారు. సామాన్య భక్తులకు వీలైనంత త్వరగా దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. త్వరలో పాఠశాలలు, కళాశా తరువాయి 2లో..

మొదటిపేజీ తరువాయి...

## ఏఐ సదస్సులో పలు సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్న ఏపీ ప్రభుత్వం

గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుందని చెప్పుకొచ్చారు. గూగుల్ లాంటి సంస్థల రాకతో ఏపీలోని విశాఖపట్నం ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకో సిస్టం రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ఆకాంక్షతో ప్రధాని నరేంద్రమోదీ పనిచేస్తున్నారని.. దేశం దాన్ని సాధించి తీరుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలను సాధిస్తుందనే విశ్వాసం తమకు ఉందని చెప్పుకొచ్చారు. పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా సావరిన్ ఏఐని వినియోగించేందుకు ప్రభుత్వ పరంగా ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా ఏపీ దృష్టి సారిస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో క్వాంటమ్ – ఏఐ రంగాల్లో నైపుణ్యాభి వృద్ధి, మౌలిక వసతుల అభివృద్ధి కల్పించే దిశగా ఏడు ఒప్పందాలు కుదుర్చుకుంది సర్కార్. ఏపీని క్వాంటమ్ – ఏఐ హబ్‌గా తీర్చిదిద్దడం... అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీకి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. భవిష్యత్ టెక్నాలజీని అందిపుచ్చుకునేలా విద్యార్థులు, యువతకు ఏఐ – క్వాంటమ్ రంగాల్లో శిక్షణ, ప్రభుత్వ శాఖల్లో ఏఐ – క్వాంటమ్ వినియోగం, టెక్నాలజీ ద్వారా ప్రజలకు సేవలను సులభతరం చేయడం వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. క్వాంటమ్, ఏఐలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేసేందుకు యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో ఈ ఏడాది చివరి నాటికి ఏఐ క్వాంటమ్ ఎక్స్‌లెన్స్ సెంటర్ ఏర్పాటు చేసేలా కార్యాచరణ.ఏఐ – క్వాంటమ్ డిజిటల్ ఎంబసీగా సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను తీర్చి దిద్దేలా ప్రణాళికలు. రాష్ట్ర ప్రభుత్వంతో జరి గిన ఒప్పందం కార్యక్రమానికి యూఎన్ఐసీసీ డైరెక్టర్ సమీర్ చౌహాన్ సహా ఆ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

## వైఎస్ జగన్ కలిసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు

చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ భేటీలో అంబటితో పాటు ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

## గోదావరి పుష్కరాలకు భారీగా ఏర్పాట్లు

**అమరావతి, ఫిబ్రవరి20 (నేటి మనదేశమ్)** : ఏపీ అసెంబ్లీ సమావేశాలుఏడో రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ప్రశ్నోత్తరాలను చేపట్టారు. గోదావరి పుష్కరాల సందర్భంగా నది కాలుష్యం జరగకుండా తీసుకునే చర్యలపై ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానమిచ్చారు. 2027 జూన్ 26 నుంచి జులై 7 వరకు 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలు జరుగనున్నాయని తెలిపారు. ఈ పుష్కరాల్లో నది పవిత్రతను కాపాడటం సహా కాలుష్యాన్ని నియంత్రించేలా ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరిస్తుందని అన్నారు. డ్రెయిన్లతో పాటు, పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యం వల్ల నదికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. భక్తుల రద్దీ పెరిగే అంచనాతో స్నాన ఘట్టాల సంఖ్యను పెంచామని వివరించారు. వివిధ శాఖల సమన్వయంతో నది కాలుష్యం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. కాలుష్య నియంత్రణ మండలి సూచనలను కూడా పాటిస్తామని తెలిపారు. గోదావరి నది పవిత్రతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కొన్ని చోట్ల జంతు కళేబరాలు, పౌల్ట్రీ వ్యర్థాలను నీటి వనరుల్లో కలిపేస్తున్నారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని నిమ్మల రామానాయుడు అభిప్రాయపడ్డారు.

## వేసవి రద్దీ.. డేటా ఆధారిత ప్రణాళికతో మెరుగైన సౌకర్యాలు: తితిదే అదనపు ఈవో

లలకు వేసవి సెలవులు ప్రకటించనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేయాల్సిన ఏర్పాట్లపై తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో అధికారులతో సమీక్షించారు. అనంతరం వెంకయ్య చౌదరి మాట్లాడుతూ.. “గత రెండు, మూడు సంవత్సరాల వేసవి డేటాను విశ్లేషిస్తున్నాం. దర్శనాల సంఖ్య, వేచి ఉండే సమయం, తర్వాత రోజు దర్శనాలకు క్యూలైన్లలో వేచి ఉండే భక్తుల సంఖ్య వంటి అంశాలపై దృష్టి సారించాం. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అన్నప్రసాదం, తాగునీటి పంపిణీ, నడక దారి భక్తులకు మార్గమధ్యంలో షెడ్ల ఏర్పాటు, మాడ వీధులు, అవసరం ఉన్న చోట్ల కూల్ పెయింటింగ్ వేయడం, మజ్జిగ పంపిణీ పాయింట్ల సంఖ్యను పెంచి వేసవిలో భక్తుల దాహార్తిని తీర్చేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. వేసవి సెలవుల్లో కుటుంబాలతో కలిసి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వసతి సదుపాయాలు, అన్న ప్రసాదం పంపిణీ నిర్వహణను మరింత సమర్థంగా అమలు చేయాలని నిర్ణయించాం.

# తిరుమల కల్తీ నెయ్యి కుంభకోణం నుంచి తప్పించుకోవడానికే హెరిటేజ్‌పై వైసీపీ బురద జల్లింపు

- సీబీఐ నివేదికలున్నా ‘క్లీన్ చిట్’ నాటకం
- ప్రజలను మభ్యపెట్టే దారి మళ్లింపు రాజకీయాలు
- మత భావోద్వేగాలను రెచ్చగొట్టి అవినీతిని కప్పిపుచ్చే జగన్ ముఠా ప్రయత్నం బహిర్గతం అయ్యింది
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



**అమరావతి/విజయవాడ, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాద తయారీలో కల్తీ నెయ్యి వాడినట్టు సీబీఐ నివేదికల్లో తేలిన నేపథ్యంలో, గత వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన వైఫల్యాలు, అవినీతి ఆరోపణలను కప్పిపుచ్చుకునేందుకే దారి మళ్లింపు రాజకీయాలకు దిగుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఘాటుగా విమర్శించారు. కోట్లాది హిందువుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకైన ప్రసాదాన్ని కల్తీ చేయడం అనేది దుర్మార్గమైన చర్యగా నిలిచిందన్నారు. సీబీఐ నివేదిక వెలుగులోకి వచ్చిన తర్వాత బాధ్యత వహించాల్సిన చోట, జగన్ రెడ్డి మరియు ఆయన ముఠా తమకే తామే ‘క్లీన్ చిట్’ ఇచ్చుకున్నట్లు ప్రచారం చేయడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని పల్లా వ్యాఖ్యానించారు. అయితే జాతీయ మీడియా, స్వామీజీలు, పూజారులు, మతపెద్దలు, తిరుమల భక్తులు తీవ్రంగా స్పందించడంతో ఆ ప్రచారం నిలవలేకపోయిందన్నారు. తిరుమల వంటి పవిత్రక్షేత్రంలో ప్రసాదం తయారీలో కల్తీ ఎలా జరిగిందన్న ప్రశ్న దేశవ్యాప్తంగా వినిపించిందన్నారు. తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంలో మాజీ టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి స్వయంగా కల్తీ జరిగిందని ఒప్పుకున్నా, ఆ అంశాన్ని పక్కనపెట్టి లేనిపోని సంస్థలపై ఆరోపణలు చేయడం ద్వారా అసలు దోషాల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇది కేవలం రాజకీయ దారి మళ్లింపు మాత్రమేనని తెలిపారు. నిజాలు బయటపడుతున్న క్రమంలో, కల్తీ నెయ్యి వ్యవహారం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే హెరిటేజ్ ఫుడ్స్ సంస్థను వివాదంలోకి లాగారని పల్లా ఆరోపించారు. తిరుమల దేవస్థానానికి కల్తీ నెయ్యి సరఫరా చేసిందన్న నిరాధార ఆరోపణలు ప్రచారంలోకి తెచ్చారని విమర్శించారు. ఇందాపూర్ డెయిరీతో హెరిటేజ్‌కు యాజమాన్య సంబంధం ఉందన్న అపోహలు సృష్టించారని అన్నారు. అయితే ఇందుకు ఒక్క ఆధారమూ చూపించలేకపోయారని స్పష్టం చేశారు. హెరిటేజ్ సంస్థపై ప్రచురితమైన పరువు నష్టం కలిగించే కథనాల విషయంలో ఢిల్లీ హైకోర్టు జోక్యం చేసుకుని, 24 గంటల్లోగా సంబంధిత కంటెంట్ తొలగించాలని ఆదేశించడం గమనార్హమని పల్లా అన్నారు. అసత్య ఆరోపణలు చట్టపరమైన పరిశీలనను తట్టుకోలేవన్నది స్పష్టమైందని వ్యాఖ్యానించారు.మూడు దశాబ్దాలకు పైగా నిష్కళంక చరిత్ర కలిగిన హెరిటేజ్ సంస్థపై తప్పుడు ఆరోపణలు చేయడాన్ని సహించబోమని పల్లా స్పష్టం చేశారు. నాణ్యతకు మారుపేరుగా నిలిచిన హెరిటేజ్ సంస్థ ప్రతిష్టను దిగజార్చేందుకు చేసిన ఈ దుష్ప్రచారానికి చట్టపరమైన సమాధానం రావడం సహజమని, అందుకే బొత్స సత్యనారాయణకు హెరిటేజ్ ఫుడ్స్ లీగల్ నోటీసు జారీ చేసిందన్నారు. బేషరతు క్షమాపణతో పాటు నష్టపరిహారం కోరుతూ నోటీసు ఇవ్వడం వైసీపీ అసత్య ప్రచారానికి గట్టి హెచ్చరికగా అభివర్ణించారు. వైఎస్సార్‌సీపీ గత పాలనలో ప్రభుత్వ భూములు, ప్రత్యేక జీఓల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన చరిత్రను ప్రజలు మర్చిపోలేదన్నారు. భారతి సిమెంట్స్, సాక్షి వంటి సంస్థలకు ప్రజాసొమ్ము మళ్లించిన వారే ఇప్పుడు ఇతరులపై బురదజల్లడం విరుద్ధమన్నారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కోట్లాది హిందువుల భావోద్వేగాలను అడ్డుపెట్టుకోవడం సమంజసం కాదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు అమాయకులు కారని, వారు స్పష్టంగా జగన్ ముఠా చేస్తున్నవన్నీ గమనిస్తున్నారని తెలిపారు. తిరుమల వంటి పవిత్రక్షేత్రాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సమాజం సహించదన్నారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో పూర్తి నిజాలు వెలుగులోకి వచ్చి బాధ్యులు తప్పకుండా శిక్షించబడతారని, సత్యం ఆలస్యమైనా గెలుస్తుందని పల్లా శ్రీనివాసరావు తేల్చిచెప్పారు.

## స్వచ్ఛ రథం' వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల

- ప్రతి మండలానికి ఒక వాహనం కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం,
- గ్రామాల పరిశుభ్రత లక్ష్యంగా పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం






**శృంగవరపుకోట నేటి మన దేశం ప్రతినిధి ఫిబ్రవరి 20 :**శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం ఆవరణంలో శుక్రవారం స్వచ్ఛ రథం వాహన ప్రారంభోత్సవ కార్యక్రమం మండల ఎంపీడీవో సంజీవని రమణయ్య, ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి శృంగవరపుకోట శాసనసభ సభ్యురాలు కోళ్ల లలిత కుమారి మరియు జిల్లా పరిషత్ సీఈవో బీ.వీ.సత్యనారాయణ, డిపిఓ.మల్లికార్జున్ రావు, ముఖ్య అతిథులుగా పాల్గొని వాహనాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ గ్రామాలు సుందరంగా ఉండాలి అంటే స్వచ్ఛత ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి ఆలోచనతో పుట్టికొచ్చిందే ఈ స్వచ్ఛరదం కార్యక్రమం గ్రామాలలో ఉన్న వ్యర్ధాలను సేకరించేందుకు మీ ఇంటి వద్దకే స్వచ్ఛ రథం వాహనము వచ్చి ప్లాస్టిక్ పేపర్ అంటూ వ్యర్ధాలను సేకరిస్తారని దానికి తగినంత రుసుముఖ సరిపడా నిత్యావసర వస్తువులను ప్రజలకు అందిస్తారని తెలిపారు ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్కరు పూర్తి సహాయ సహకారాలు అందించి గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు పూర్తిగా సహకరించాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో ౹ాజూ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల వెంకట రమణ, ప్రధాన కార్యదర్శి కనకాల శివ, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ, పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొరపల్లి రాము, కార్యనిర్వాహక కార్యదర్శి నక్కరాజు చిన్న రాము, బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లపు సూరిబాబు, కొత్తవలస గ్రామ పార్టీ అధ్యక్షులు కోరుపోలు అప్పారావు, పిల్లా అప్పలరాజు, మిడతాన కాశి, గొంప దుర్గా ఉమేష్, బంగారు రమేష్ , స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు మరియు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వైకాపా ఎమ్మెల్సీలు క్షమించరాని పాపం చేశారు

**తరువాయి...** : పాపం” అని లోకేశ్ మండిపడ్డారు.ఏపీ శాసనమండలిలో ఇవాళ ఉదయం గందరగోళ పరిస్థితి నెలకొన్న సంగతి తెలిసిందే.హెరిటేజ్ సంస్థకు అనుబంధంగా ఉన్న ఇందాపూర్ డెయిరీ ద్వారా తితిదేకు నెయ్యి సరఫరాపై చర్చించాలని వైకాపా సభ్యులు రవిబాబు, తూమాటి మాధవరావు, మంగమ్మ ఇచ్చిన వాయిదా తీర్మానాలను మండలి ఛైర్మన్ కొయ్యె మోషేను రాజు తిరస్కరించారు. దీంతో సభలో వైకాపా ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. వేంకటేశ్వర స్వామి ఫొటోలు, ప్లకార్డులు పట్టుకుని పోడియం చుట్టుముట్టి ఆందోళనకు దిగారు. సభా కార్యకలాపాలను అడ్డుకున్నారు. వైకాపా ఎమ్మెల్సీలు చెప్పులు, బూట్లు వేసుకుని దేవుని ఫొటో పట్టుకుని నిరసన చేశారు. వైకాపా ఎమ్మెల్సీలు చెప్పులు, బూట్లు వేసుకుని దేవుడి ఫొటోతో నిరసన తెలపడంపై అధికార పక్ష సభ్యుల తీవ్ర అభ్యంతరం తెలిపారు.

## ఇంటర్ పరీక్షల నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు



**తరువాయి...** : పరీక్షా కేంద్రాలను విద్యాశాఖ, ఇతర సంబంధిత అధికారులు పరిశీలించాలని, అన్ని వసతులూ ఉన్నాయో లేదో చూసుకోవాలని చెప్పారు. 85 కేంద్రాల్లో థియరీ పరీక్షలు.. హాజరుకానున్న 81 వేల మందిఫిబ్రవరి 23వ తేదీ నుంచి జరగనున్న ఇంటర్ పరీక్షలకు 81,001 మంది హాజరవుతున్నారని, 85 కేంద్రాల్లో థియరీ పరీక్షలు జరగనున్నాయని ఆర్.ఐ.ఓ. మురళీధరన్ సమావేశంలో వివరించారు. ఇంటర్ తొలి ఏడాదిలో 40,165 మంది, ద్వితీయ ఏడాదిలో 40,836 మంది పరీక్షలు రాస్తున్నారన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఒకేషనల్ గ్రూపుల వారికి ప్రాక్టికల్ పరీక్షలు సజావుగా జరిగాయని, సాధారణ గ్రూపుల విద్యార్థులకు ఫిబ్రవరి 01 నుంచి 10వ తేదీ వరకు ప్రాక్టికల్స్ జరిగాయన్నారు. థియరీ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు జరగనున్నాయని వెల్లడించారు. ప్రథమ, ద్వితీయ ఇంటర్ వాళ్లకు రోజు తప్పించి రోజు ఉదయం 9.00 నుంచి 12.00 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని స్పష్టం చేశారు. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష జనవరి 21న ఉదయం 10.00 నుంచి 1.00 వరకు జరుగుతుందని స్పష్టం చేశారు. ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష జనవరి 23న ఉదయం 10.00 నుంచి 1.00 గంట వరకు ఉంటుందని పేర్కొన్నారు.సమావేశంలో ఆర్.ఐ.వో.తో పాటు, డీవీఈవో, విద్యాశాఖ, వైద్యారోగ్య, ఆర్టీసీ, విద్యుత్, పోలీస్, రెవెన్యూ, పోస్టల్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలకు నెయ్యి సరఫరాపై వైసిపి వాయిదా తీర్మానం చర్చ జరిగితేనే నిజాలు తెలుస్తాయన్న విపక్షనేత బొత్స

**అమరావతి, ఫిబ్రవరి20 :** మండలిలో వైఎస్సార్‌సీపీ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. తిరుపతి లడ్డూ ప్రసాద అంశం, హెరిటేజ్ సంస్థకి అనుబంధంగా ఉన్న ఇందాపూర్ డెయిరీ, టీటీడీకి నెయ్యి సరఫరా చేయడంపై సభలో చర్చించాలని కోరుతూ వాయిదా తీర్మానం చేశారు. శాసనమండలికి ర్యాలీ వచ్చిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు.. భోలే బాబా.. చంద్రబాబా.. చంద్రబాబా.. ఆలీబాబా అంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు నినాదాలు చేశారు. ఇందాపూర్, హెరిటేజ్ లింకులపై చర్చించాలని వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేసింది. శ్రీవారి లడ్డూపై చంద్రబాబు నిందలు మోపారని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. దేవదేవుడి ధనాన్ని లూటీ చేయడానికి ప్రయత్నిస్తున్నారు.


**ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

**ప్రధాన కార్యాలయము:** లెవెల్-3, వాకర్ట్ టవర్స్, ఈస్ట్‌వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఈస్ట్), ముంబాయి-400 051,
Tel : 1800 102 4345. **వెబ్‌సైట్ :** http://www.truhomefinance.in
**రిజిష్టర్డ్ ఆఫీస్ :** శ్రీనివాస టవర్, 1వ అంతస్తు, డోరు నెం.5, పాత నెం.11, 2వ లేను, సెనటోప్ రోడ్డు, అల్వార్‌పేట, తేనాంపేట చెన్నై-600018.

**ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తి విక్రయించుట కొరకు అమ్మకం నోటీస్**

సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 మరియు నియమం 8 & 9 సెక్యూరిటీవడ్డీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002 అనుసరించి ఈ క్రింద వివరించిన స్థిర ఆస్తులను ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయించుట కొరకు విక్రయ నోటీస్.
ది ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలువబడేది) కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తుల భౌతిక స్వాధీనాన్ని ది ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎర్లర్ శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలువబడేది) తీసుకున్నారని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత/లు, హామీదారులు మరియు తనఖాదారులకు నోటీసు ఇవ్వబడింది. గతంలో కంపెనీ 02.03.2024న అమ్మకపు నోటీసు జారీ చేసింది మరియు తద్వారా ప్రశ్నలోని సబ్జెక్ట్ ఆస్తి యొక్క ఇ-వేలాన్ని 09-03-2026న నిర్ణయించింది. అయితే, 09-03-2026న షెడ్యూల్ చేయబడిన వేలం బిడ్ లేకపోవడం వల్ల విఫలమైంది. ఇప్పుడు వ్యక్తి షెడ్యూల్ చేసిన తనఖా ఆస్తిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపారు. షెడ్యూల్ చేయబడిన తనఖా ఆస్తిని ముందుగా ఇ-వేలం ద్వారా విక్రయించడం సాధ్యం కాకపోవడంతో, ది ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, “ఎక్కడ ఉందో అలాగే ఉంది”, “ఏదో అలాగే ఉంది” మరియు “ఏది ఉందో అలాగే ఉంది” అనే ప్రాతిపదికన ప్రైవేట్ ఒప్పందం ద్వారా ఆస్తిని తనఖా పెట్టాలని నిర్ణయించింది. ది ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలుస్తారు) కు చెల్లించాల్సిన బ్యాలెన్స్ బకాయి మొత్తాన్ని రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి తిరిగి పొందేందుకు, పట్టికలో పేర్కొన్న విధంగా.
పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని నోటీసు తేదీకి 15 రోజుల తర్వాత ది ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ మరియు ఉద్దేశించిన కొనుగోలు మధ్య పరస్పరం అంగీకరించబడిన నిబంధనలు మరియు షరతులపై విక్రయించాలని రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులకు నోటీసు ఇవ్వడమైనది.

| రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారుల పేర్లు | రికవరీ మొత్తం మరియు డిమాండ్ నోటీసు తేది | రిజర్వు ధర(రూ.) & ఇయమ్‌డి మొత్తం | సంప్రదించవలసిన వ్యక్తి (ఏఐ మరియు డిస్పోజల్ టీమ్) |
| --- | --- | --- | --- |
| 1. చిట్టిబాబు కొల్లాబాతుల 2. శ్రీమతి సలాడి ఎ వెంకటలక్ష్మీ, వీరందరి నివాసం: డోరు నెం. 8-20/1, మల్లయ్యపేట, రాంసాయి టౌన్‌షిప్, రాజమండ్రి, కాటేరు కరెంట్ ఆఫీస్ ఎదురుగా, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 533105 మరియు ఇతర నివాసం: సామక్రిష్ణ కిరాణ అండ్ జనరల్ స్టోర్, ఇతరులు, డోరు నెం. 5-391, సుబ్బైలావుపేట, కాతేరు పంచాయతీ ఆఫీసు దగ్గర, కాటేరు వీధి, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-533105 & వార్డు నెం. 29 ఎ, ఆర్ ఎస్ నెం. 89 భాగం, డోరు నెం. 66-10-25, కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్, కాకినాడ సూర్యారావు హేమ్లెట్, ఎస్ అచ్యుతపురం గ్రామం, ఇందిరాగాంధీ వీధి, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-533002 Lan. SLPHRJMD0000761 **స్వాధీనత తేది & విధానం** 12-02-2024 & భౌతిక స్వాధీనత **ఇతర తాకట్టు వివరాలు** తెలియదు | 13 (2) నోటీస్ తేది : 16-11-2023 & నోటీస్ మొత్తం రూ. 24,90,768/- (ఇరవై నాలుగు లక్షల తొంభై వేల ఏడు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) (లోన్ అకౌంట్ నెం. SLPHRJMD0000761) 06-నవంబర్-2023 నాటికి తదుపరి వడ్డీతో పాటు మరియు వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులు | రూ. 12,50,000/- (రూపాయలు పన్నెండు లక్షల యాభై వేలు మాత్రమే) & ఇయమ్‌డి మొత్తం రూ. 125000/- (ఒక లక్ష ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే) **ప్రైవేట్ ఒప్పందం ద్వారా ఆస్తిని ప్రతిపాదిత కొనుగోలుదారుకు విక్రయించే తేదీ** తేది 09-03-2026 | అష్ఫాక్ పాట్కా 9819415477 రాజ దుర్గా ప్రసాద్ 9550869343 అంజిబాబు 9966365296 |

**ఆస్థి వివరాలు**

వార్డు నెం. 29 ఎ, ఆర్ ఎస్ నెం. 89 భాగం, డోరు నెం. 66-10-25, కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్, కాకినాడ సూర్యారావుపేట హేమ్లెట్, ఎస్ అచ్యుతపురం గ్రామం, ఇందిరాగాంధీ వీధి, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-533002. తూర్పు: 4 అడుగుల వెడల్పు ఉమ్మడి దారి, ఉత్తరం: సలాడి రామం గారి ప్రహారి గోడ, పడమర: కప్ల లక్ష్మీకాంతం గారి ఇల్లు & స్థలం, దక్షిణం: 8.6 అడుగుల మున్సిపల్ రోడ్డు,

1) అమ్మకం సవిరమైన షరతులు మరియు నియమ నిబంధనల కొరకు, దయచేసి ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) వెబ్‌సైట్ ను చూడండి.
2) సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.
3) పాల్గొనదలచిన బిడ్డర్లు తమ ధరావతు సొమ్ము, RTGS/NEFT ద్వారా ఇక్కడ ఇచ్చిన ఎకౌంట్ వివరాల ప్రకారము చెల్లించవలెను. **బ్యాంక్ పేరు :** యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, **శాఖ:** బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబాయి., **బ్యాంకు ఎకౌంట్ నెం.** కరెంట్ ఖాతా నెం. **911020045677633**, IFSC code : UTIB0000230

**స్థలం: కాకినాడ**
**తేది : 21-02-2026**
**సం/- అధీకృత అధికారి - ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)**

## నేటి మనదేశమ్ సంపాదకీయం

### ఎన్నికల ఫలితాలు పనితీరుకు గీటురాయి కాదు !

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రయోజనాత్మక నిర్ణయాలు ఇంకా తీసుకోలేదు. అయితే వరుస ఎన్నికల్లో గెలవడం వల్ల అధిష్టానం వద్ద మార్కులు కొట్టేశారు. మంత్రులంతా కలసి కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌ను కలిసి శహభాష్ అనిపించుకున్నారు. ఇలాగే పనిచేయండని కాంగ్రెస్ అగ్రనేతలు దీవించి పంపారు. ఇది మాత్రమే కాంగ్రెస్ విజయం కాదు. ఢిల్లీలో కూర్చున్న నేతలకు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన లేదు. సిఎం రేవంత్ కూడా క్షేత్రస్థాయి సమస్యలపై ఇంకా దృష్టి సారించలేదు. ప్రధానంగా తాగు,సాగునీటి సమస్యలు, రైతుల నుంచి ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధరలు అందించడం, నిరుద్యోగ సమస్యలు తీర్చడం వంటివన్నీ ప్రధానంగా వెన్నాడుతున్నాయి. క్షేత్ర స్థాయిలో తెలంగాణలో అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఉన్న సమస్యలే ఇంకా ఉన్నాయి. అవేవీ పరిష్కారం కాలేదు. రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. అంతకు ముందు పంచాయితీ, ఇంకా అంతకుముందు రెండు ఉప ఎన్నికలు జరిగాయి. వీటన్నింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పాలనకు గీటురాయి కాబోవు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై కొంత కాలంగా విరుచుకుపడుతోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ పనైపోయినట్టేనని ప్రచారం చేస్తోంది. ఆ పార్టీ నాయకులు అది నిజమని కూడా నమ్ముతున్నారు. ఈ ప్రచారానికి తోడు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినందున ఇటీవలి వరుస ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బిఆర్ఎస్ అంచనాకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. కేటీఆర్,హరీష్ రావులుకు ఈ ఫలితాలు ఓ రకంగా హెచ్చరిక లాంటివి. ఎందుకంటే గత పాలనలో తాము చేసిన పాపాలను పక్కన పెట్టి అదేపనిగా విమర్శలు చేస్తూ పోతే ప్రజలు ఆదరిస్తారని అనుకుంటున్నారు. ప్రజలు అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు. ఏవరేమిటో గ్రహిస్తున్నారు. అయితే సిఎం రేవంత్ అందరినీ కలుపుకుని వరుస విజయాలను సాధిస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే అసమ్మతి గుర్తుకు వస్తుంది. ఆ పార్టీలో ఎవరికి వారే ముఖ్యమంత్రి స్థాయి నాయకులమని భావిస్తారు. ఏక నాయకత్వాన్ని అంగీకరించరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇప్పటికీ తమ నేతగా అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఆయన జూనియర్ అని పలువురు వ్యాఖ్యానిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. లాటరీ తగిలినట్టు రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కిందని బిఆర్ఎస్ చేస్తున్న ముఖ్యంగా కెటిఆర్ చేస్తున్న ఆరోపణఅలను వీరు కూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరినీ నొప్పించకుండా వెళుతోంది. అందుకే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది. అయితే, రేవంత్‌రెడ్డి మాత్రం వ్యూహాత్మకంగా పార్టీలో, ప్రభుత్వంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అగ్ర నాయకకతంవ ముందు మార్కులు కొట్టేస్తున్నారు. సందర్భం వచ్చినపుడు తనకున్న పట్టు ఏమిటో నిరూపించుకుంటున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో మంత్రులందరికీ జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించి సమన్వయం చేసుకొని సత్ఫలితాలను సాధించారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ మంచి ఫలితాలను సాధించేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లున్న కాంగ్రెస్‌ను ఏక తాటిపై నడిపించడంలోనూ రేవంత్‌రెడ్డి కృతకృత్యులయ్యారు. కాంగ్రెస్ సీనియర్లు కూడా తన నాయకత్వాన్ని అంగీకరించక తప్పని పరిస్థితిని కల్పిస్తూ వస్తున్నారు. రాజకీయాల్లో పార్టీలకైనా, నాయకులకైనా ఎన్నికల ఫలితాలే గీటురాయి. మొన్న పంచాయతీ ఎన్నికలు, నిన్న మునిసిపల్ ఎన్నికల్లో 60 శాతంపైగా స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తన నాయకత్వ విషయంలో ఎదురవుతున్న ఆటంకాలను ఆయన అధిగమిస్తూ వచ్చారు. ఈ ఫలితాలతో పాటు తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ముఖ్యమంత్రిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నట్టుగా ఉంది. తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం కూడా రేవంత్ భుజం తట్టి ప్రోత్సహించింది. శహభాష్ అంటూ పొగిడింది. ఇలాగే నడవండి అంటూ అందరినీ కలిపి సూచించింది. అయితే ఇవొక్కటే రేపటి గెలుపునకు బాటలు వేయవు. గుణాతమక మార్పులు రావాలి. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించడం లేదు. మంత్రులు వసూల్ రాజాలుగా మారారని పుంఖానుపుంఖానుగా ఆరోపణలు వస్తున్నాయి. పర్సంటేజీలకు అలవాటు పడ్డారని అంటున్నారు. ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రి దృష్టి సారించాలి. ఉద్యోగుల్లో లంచావతారాలు పెరిగాయి. విద్యుత్ శాఖలో ఏకబిగిన ఓ 9మందిని సస్పెండ్ చేశారు. రోజుకోచోట్ ఎక్కడో ఒక ఉద్యోగి లంచం తీసుకుంటూ పట్టుబడుతున్నాడు. ఈ సమస్య పోవాలి. గంజాయి బ్యాచ్‌లను నిరోధించాలి. అయితే ఇల్లు అలకగానే పండుగ కాదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఈ ఫలితాలు ప్రభుత్వంలో, పార్టీలో రేవంత్‌రెడ్డి స్థానం మరింత పటిష్ఠమవడానికి మాత్రమే ఉపయోగపడతాయి. సార్వత్రిక ఎన్నికలకు ఇంకో మూడేళ్ల వ్యవధి ఉంది. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. అది నిజమైతే బీఆర్ఎస్‌కు మైనస్ అవుతుంది. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోగలగాలి. అందుకు కార్యాచరణ అవసరం.


## నేడు ఐసిఏఐ అధ్యక్షుడు ప్రసన్నకుమార్ రాక



**విశాఖపట్నం, ఫిబ్రవరి 20 నేటి మన దేశమ్** :ద ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసిఏఐ) అధ్యక్షుడు డి. ప్రసన్నకుమార్ శుక్రవారం నగరానికి రానున్నారు. ఇటీవల ఢిల్లీలో బాధ్యతలు చేపట్టిన ఆయన తొలిసారిగా విశాఖ నగరానికి విచ్చేస్తున్నారు. ఇప్పటివరకు ఆయన ఐ సి ఏ ఐ ఉపాధ్యక్షుడిగా వ్యవహరించగా, ఇటీవల జరిగిన ఎన్నికలో ఆయనకు అధ్యక్ష పదవి దక్కింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ఐ సి ఏ ఐ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి వ్యక్తి కావడం విశేషం. ఇటీవల ఢిల్లీలో బాధ్యతలు చేపట్టిన ప్రసన్నకుమార్ స్వస్థలం, తమిళనాడులోని తిరువళ్లురు జిల్లా నడం బరం గ్రామం. సీఏ లో ఉత్తీర్ణత సాధించిన తర్వాత, విశాఖ నగరం లోని ఆయన స్థిరపడ్డారు. శ్రీరామ్ మూర్తి అండ్ కో లో వృత్తి జీవితం ప్రారంభించిన ఆయన దక్షిణ భారత సీ ఏ విద్యార్థి సంఘంలో ఉపాధ్యక్షుడిగా పని చేశారు.

**ఘన స్వాగతానికి ఏర్పాట్లు** : ఐ సి ఏ ఐ అధ్యక్షుడు హోదాలో తొలిసారి విశాఖ నగరానికి విచ్చేస్తున్న డి ప్రసన్నకుమార్ కు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సీ ఏ విశాఖ చాప్టర్ అధ్యక్షుడు తో పాటు కార్యవర్గం ఘన స్వాగతం పలికేందుకు సన్నద్ధం అయ్యారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ తల్లి మహోత్సవాలకు చిన్న శ్రీనుకి ఆహ్వానం



**భీమునిపట్నం, ఫిబ్రవరి 20 నేటి మన దేశమ్ :** మార్చి 17 నుంచి 20 వరకు జరగబోయే భీమునిపట్నం గ్రామదేవత శ్రీ నూకాలమ్మ తల్లి మహోత్సవాలకు నూకాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ సభ్యులు, భీమిలి నియోజకవర్గ ముఖ్య నాయకులు శుక్రవారం విజయనగరం,ధర్మపురి క్యాంప్ కార్యాలయం నందు విజయనగరం జిల్లా జెడ్పీ చైర్మన్, వైఎస్ఆర్ సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ని మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తారని, ఈ వేడుకలకు విశిష్ట అతిథిగా విచ్చేయాలని చిన్న శ్రీను ని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సోంపురం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి 5వ వార్షికోత్సవం



**వేపాడ, ఫిబ్రవరి 20 నేటి మనదేశమ్ :** మండలంలోని సోంపురం గ్రామంలోని ముత్యాలమ్మ అమ్మవారు ఆలయం ప్రాంగణంలో అమ్మవారి 5వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధాన అతిథిగా పాల్గొన్న కోళ్ల లలిత కుమారి ప్రత్యేక పూజల్లో భాగస్వామయ్యారు. అమ్మవారికి వేకుజామునే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, సుమారు 3000 మంది భక్తులు అన్న సంతర్పణకు హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసినా, గ్రామ కమిటీ సభ్యులు సమన్వయంతో ఏర్పాట్లు చక్కగా నిర్వహించారు. ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, వార్షికోత్సవ సందర్భంలో నిర్వ హించిన సంప్రదాయ కార్యక్రమం తోడుపెద్దు గలాటాన్ని వీక్షించి, నిర్వాహకులను అభినందించారు. భక్తుల భద్రత, సౌకర్యాలను పురోగమించేలా చర్యలు కొనసాగుతాయని ఆమె తెలిపారు.



## విశాఖ అన్నదాత స్వర్గీయ మట్టపల్లి చలమయ్య 9వ సంస్మరణ కార్యక్రమం...

**విశాఖపట్నం, ఫిబ్రవరి 20 నేటి మనదేశమ్ :** మట్టపల్లి. చలమయ్య 9వ సంస్మరణ కార్యక్రమం ఘనంగా వివేకనంద సంస్థ వారి ఆధ్వర్యంలో, చలమయ్య తనయులు మట్టపల్లి .హనుమంతరావు నిర్వహించారు. హనుమంతరావు ముందుగా చలమయ్య చిత్రపటానికి పూల మాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. చలమయ్య జ్ఞాపకార్థం పేదలకు దుప్పట్లను అందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ, తండ్రి ఆశయాలతో, ఆయన అడుగుజాడల్లోనే సేవలందిస్తున్నామని, మా తండ్రి గారికి వివేకానంద సంస్థ అంటే చాలా మక్కువ అని, అందుకే ఈ సంస్మరణ కార్యక్రమాన్ని వివేకానంద సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, వివేకానంద సంస్థకి ఎల్లప్పుడూ మా సహాయ సహకారాలు అందిస్తామని , ప్రతి నెల ఆశ్రమ వాసులకు 4 బస్తాల బియ్యాన్ని అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు సత్తిబాబు, సూర్యచంద్రరావు మరియు మహిళా సభ్యులు పాల్గొన్నారు.



## ద ఇండియన్ మహిళా ఫౌండేషన్ సేవలు అభినందనీయం





**విశాఖపట్నం, నేటి మన దేశమ్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 :** ద ఇండియన్ మహిళా ఫౌండేషన్ నిరంతరం చేస్తున్న సేవా కార్యక్రమాలతో పాటు మహిళలకు అనేక అంశాలపై అవగాహన కల్పించడం పట్ల ఆకర్షితురాలనై ఫౌండేషన్ సభ్యురాలుగా జాయిన్ అయ్యానని బి.వి.కె జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆర్. ఇందిరా సంయుక్త చెప్పారు. ఈ మేరకు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు జీవీఎల్ పద్మ నేతృత్వంలో ఇందిరా సంయుక్త సభ్యత్వం తీసుకున్నారు. ఇదే సందర్భంలో జీవీఎల్ పద్మ కుమారుడు, ఏపీ హైకోర్టు న్యాయవాది రోహిత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఫౌండేషన్ సభ్యులంతా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## విజయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



**కొత్తవలస నేటి మనదేశమ్ పతినిధి ఫిబ్రవరి 20 :** శృంగవరపుకోట నియోజక వర్గం కొత్తవలస మండల కేంద్రం కొత్తవలస గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విజయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో శృంగవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే లలిత కుమారికి ఘనస్వాగతం పలికి వేద పండితులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆంజనేయ స్వామిని ప్రార్థించానని ఆలయ అభివృద్ధికి తన వంతుగా సహకరిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు కొత్తవలస మండల లో గల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ బలోపేతం చేయడమే మా లక్ష్యం

### శెట్టి చిరంజీవి జనసేన ఇన్చార్జి అరుకు నియోజకవర్గం






**అనంతగిరి, ఫిబ్రవరి 20 నేటి మన దేశమ్ :** అరకు నియోజకవర్గ అభివృద్ధిలో ఐటీ వింగ్ పాత్ర కీలకం: జనసేన ఇంచార్జ్ చెట్టి చిరంజీవి అరకు లోయ నియోజకవర్గం జనసేన పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు అరకు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ చెట్టి చిరంజీవిబిగారి ఆధ్వర్యంలో శుక్రవారం ఐటీ వింగ్ సభ్యులతో కీలక సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమ వేగవంతం మరియు మండల స్థాయిలో ఐటీ విభాగం చేపట్టాల్సిన బాధ్యతలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా చెట్టి చిరంజీవి మాట్లాడుతూ, అరకు నియోజకవర్గ అభివృద్ధిలో ఐటీ వింగ్ కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి సమస్యలను డిజిటల్ వేదికల ద్వారా వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజల సమస్యల పరిష్కారంలో పార్టీకి తోడ్ప డాలని ఐటీ కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో చర్చించిన ముఖ్యాంశాలు. పార్టీ సభ్యత్వం: ప్రతి గ్రామంలో జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సభ్యత్వ నమోదును ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. ఐటీ వింగ్ బాధ్యతలు, సోషల్ మీడియా వేదికగా పాటు పార్టీ కార్యకమాలను విస్తృతంగా ప్రజలకు చేంవేయాలని సూచించారు. మండల స్థాయి పర్యవేక్షణ, మండలాల్లో ఎదురవుతున్న స్థానిక సమస్యలను ఐటీ విభాగం ద్వారా పార్టీ దృష్టికి తీసుకురావాలని చర్చించారు. పాల్గొన్న నాయకులు: 1. శ్రీ చెట్టి చిరంజీవి,అరకు నియోజకవర్గ ఇంచార్జ్ 2. స వ ం ర్ది నరేష్, అరకు ఐటీ వింగ్ ప్రతినిధి 3.సమర్ది రఘునాథ్, నియోజకవర్గ క్రియాశీల నాయకుడు 4.గుజ్జల రమేష్,, దుంబ్రిగుడ ఐటీ వింగ్ 5. కొడా కృష్ణబాబు, పెదబయలు ఐటీ వింగ్ 6.పాంగి ఆనంద్ , సాగర జనసేన పంచాయితీ ఇంచార్జ్ ముత్యం ప్రసాద్ జనసేన పార్టీ దుంబ్రిగుడ ఉపాధ్యక్షుడు వీరితో పాటు పలువురు జనసేన నాయకులు, ఐటీ వింగ్ వాలంటీర్లు మరియు కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ గెలుపు కోసం ఐక్యంగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.



# లివర్ చెడిపోయేందుకు ముఖ్య కారణాలివే..!




మన శరీరంలో లివర్ అత్యంత పెద్దదైన అవయవం. ఇది చేసే పనులు ఎంతో ముఖ్యమైనవి. మనం తిన్న ఆహారాన్ని జీర?ం చేయాలన్నా, శరీరానికి శక్తి సరిగ్గా అందాలన్నా, విష పదార్థాలు బయటికి వెళ్లాలన్నా లివర్ ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తుంది. అయితే నేటి తరుణంలో మనం తింటున్న అనేక ఆహార పదార్థాలు, పలు వ్యాధులు, అలవాట్లు లివర్ చెడిపోవడానికి కారణమవుతున్నాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

1. చక్కెర లేదా తీపి అధికంగా ఉన్న ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయం దెబ్బ తింటుంది. చక్కెరను అతిగా తింటే అది శరీరానికి ఉపయోగం కాదు సరికదా, అది మొత్తం లివర్‌లోనే పేరుకుపోయి కొవ్వుగా మారుతుంది. దీంతో కొంత కాలానికి లివర్ పనితీరు మందగించి అది చెడిపోతుంది.

2. నేటి తరుణంలో ఆహార పదార్థాలను రుచిగా అందించడానికి వాటిలో మోనోసోడియం గ్లుటమేట్ అనే పదార్థాన్ని ఎక్కువగా కలుపుతున్నారు. దీంతో ఈ పదార్థం ఉన్న ఆహారాన్ని తిన్నప్పుడు అది మన శరీరంలోకి ఎక్కువగా చేరుతోంది. దీని ప్రభావం ఎక్కువగా పడడంతో లివర్ చెడిపోతోంది.

3. విటమిన్ ఎ ఉన్న ఆహారం తీసుకుంటే కంటి సంబంధ సమస్యలు ఉండవని అందరికీ తెలిసిందే. అయితే ఈ విటమిన్ శరీరంలో మోతాదుకు మించినా దాని ప్రభావం లివర్‌పై పడుతుందట. దీంతో లివర్ ఆరోగ్యం నాశనమవుతుందట.

4. కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగడం వల్ల కూడా కాలేయం త్వరగా చెడి పోతుంది. కూల్ డ్రింక్స్ లో ఉండే పదార్థాలు కాలేయాన్ని పని చేయకుండా చేస్తాయి.

5. ఉప్పు ఎక్కువగా తినడం వల్ల శరీరంలో ద్రవాల శాతం అధికంగా పెరుగుతుంది. దాంతో కాలేయ సంబంధిత వ్యాధులు వస్తాయి. ఉప్పువల్ల రక్తపోటు కూడా వస్తుందనే విషయం తెలిసిందే.

6. చిప్స్ వంటి ఆహార పదార్థాలను ఎక్కువగా తిన్నా వాటిలో ఉండే విషపూరితమైన పదార్థాలు లివర్ ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపుతాయి. కాబట్టి వాటికి కూడా దూరంగా ఉండడం మంచిది.

7. అధిక బరువు ఉన్నవారు కూడా లివర్ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. శరీరంలో కొవ్వు ఎక్కువగా పేరుకుపోతే ఫ్యాటీ లివర్ డిసీజ్ వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కొన్ని సందరాల్లో లివర్ ఫెయిల్ అవుతుంది కూడా.

8. డయాబెటిస్ సమస్యతో బాధపడే వారికి లివర్ వ్యాధులు వచ్చే అవకాశం 50 శాతం వరకు ఉంటుంది.

9. ఉప్పు ఎక్కువగా తింటే దాంతో బీపీ పెరిగి అది ఫ్యాటీ లివర్ వ్యాధికి దారి తీస్తుంది. కనుక ఉప్పును చాలా తక్కువగా తినడం మంచిది.

10. యాంటీ డిప్రెస్సెంట్స్, మూడ్ స్టెబిలైజర్స్, కార్టికోస్టెరాయిడ్స్, పెయిన్ రిలీవర్స్ వంటి పలు రకాల మెడిసిన్‌లను దీరఓ కాలం వాడినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది. డాక్టర్ల సిఫారసు లేకుండా సొంతంగా మందులను వాడినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

11. క్యాన్సర్ చికిత్స కోసం చేసే కీమోథెరపీ వల్ల కూడా లివర్ చెడిపోతుంది.

12. హెపటైటిస్ ఎ, బి, సి వంటి వ్యాధులు వచ్చినప్పుడు సరైన సమయంలో స్పందించి చికిత్స చేయించుకోకపోయినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

13. పేగుల్లో ఇన్‌ఫెక్షన్లు ఏర్పడి అవి తీవ్రతరమైనా లివర్ చెడిపోయేందుకు అవకాశం ఉంటుంది.

14. క్రిమి సంహారక మందులను వాడి పండించిన కూరగాయలు, పండ్లను తింటే వాటితో ఆ మందులు కూడా మన శరీరంలోకి వెళ్తాయి. అప్పుడు ఆ మందులు లివర్‌పై ప్రభావం చూపిస్తాయి.




# కళ్లకు వ్యాయామం తప్పనిసరి



**రోజంతా** ఆఫీసులో కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేయడం, ఇంటికి వచ్చాక టీవీకి అతుక్కుపోవడం లేదా ల్యాప్‌టాప్ ముందుకు కూర్చునే వారి సంఖ్య ఎక్కువే. అయితే ఈ విధంగా గంటల తరబడి కంప్యూటర్లు, టీవీల ముందు కూర్చోవడం వలన చిన్న వయసులోనే కళ్ల సమస్యలు ఏర్పడతాయి. కంప్యూటర్ నుంచి వెలువడే పవర్ వలన కళ్ల చూపు మందగించే ప్రమాదం ఉంది. కనుక కళ్ల కోసం కొంత టైమ్ కేటాయించాలి. కళ్ల సమస్యలు దరిచేరకుండా ఉండాలంటే కళ్లకు అప్పుడప్పుడు కాస్తంత విశ్రాంతిని ఇస్తూ, చిన్న పాట వ్యాయామాలు చేయడం మంచిది. అవి ఎలా చేయాలో మీ కోసం. రెండు అరచేతుల్ని కలిపి రుద్దితే కొన్ని నిమిషాలకు వేడెక్కుతాయి. వాటిని కళ్లపై ఉంచండి. ఇలా చేస్తున్నప్పుడు కళ్లు తెరవకూడదు. కళ్లపై వెలుతురు పడకూడదు. ఇలా రోజులో కుదిరినప్పుడల్లా చేసి చూడండి. కళ్లకు హాయిగా అనిపిస్తుంది.

కంప్యూటరుపై పనిచేసే వారిలో చాలా మంచి కనీసం రెండు నిమిషాలు కూడా కళ్లు మూసి తెరవరు. దాంతో కళ్లు అలసిపోతుంటాయి. ఇలాంటి వారు తరచూ కనురెప్పల్ని మూసి తెరవడం ఓ అలవాటుగా మార్చుకోవాలి. ఇలా ఎన్ని ఎక్కువ సార్లు చేస్తే అంత మంచిది.

కంప్యూటరు ఎదురుగా కూర్చుని పనిచేసే వారు దూరంగా ఉండేవి చూడటంలో ఇబ్బందిపడతారు. దాన్ని అధిగమించాలంటే ప్రతి అర గంటకోసారి ఐదు సెకన్లు దూరంగా ఉండే వస్తువుల్ని చూడాలి. ఇది కళ్లకెంతో మేలు చేస్తుంది. ఇక కళ్లు బాగా అలసిపోయినట్లు అనిపిస్తుంటే, కాసిని నీళ్లు జిలకరించుకోండి. లేదా చన్నీళ్లతో కళ్లను తుడుచుకోండి. దీన్ని కళ్లపై ఉన్న ఒత్తిడిపోయి తాజాగా మారతాయి.

సౌకర్యంగా కూర్చుని చేతి బొటనవేలిని కంటికెదురుగా పెట్టుకుని దాన్న చూడాలి. తరువాత వేలిని దూరంగా ఉంచి మళ్లీ దృష్టిని దానిపై నిలపాలి. ఇలా కొన్ని నిమిషాలు చేస్తే కళ్లకు విశ్రాంతి లభిస్తుంది.

ఈ విధంగా చేయడం వలన కళ్ల చూపు సమస్యలు దరిచేరవని వైద్య నిపుణులు తేల్చి చెబుతున్నారు.

# క్యారెట్ వల్ల పొందే అదనపు ప్రయోజనాలు

**రోజూ** మనం తీసుకునే కూరగాయలలో ఎన్నో విటమిన్లు మన శరీరానికి లభిస్తున్నం దువల్లే మనం ఆరోగ్యంగా ఉండ గల్గుతున్నాం. ముఖ్యంగా చెప్పాలంటే వాటిలో క్యారె ట్‌ను మించింది మరొకటి లేదు. క్యారెట్‌లో ఎన్నో విటమిన్లతోపాటు మన జీవనాన్ని, ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్షణాలు పుష్కలంగా వున్నాయి. విటమిన్లు, ఖనిజాలు రెండింటి ఉత్తమ సమతౌల్యంగల కూరగాయ క్యారెట్. తాజా క్యారెట్‌లో మనశరీరానికి అత్యంత ముఖ్యంగా కావలసిన 12 ఖనిజ లవణాల సమతౌల్యాన్ని మనం ఇందులో చూడగలం. మితంగా ఉపయోగపడే పరిమాణ ములో క్యారెట్ విటమిన్ బి.సి.జి లను ఇస్తూ శరీరానికి అవసరమైన పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, సోడియం, మాంగనీస్, సిలికాన్, అయోడిన్ లతో పాటు సల్ఫర్, భాస్వరం, క్లోరిన్ వంటి ఖనిజాలను సరఫరా చేస్తుంది. అతి ఉత్తమమైన, సహజమైన కాల్షియం (సున్నం) చక్కటి సమతౌల్యాన్ని అద్భుతంగా ఇది ఇవ్వగలద. క్యారెట్ ప్రయోజనాలు మహిళ కంటే, పురుషులకే ఎక్కువగా ఉన్నాయడంలో ఆశ్చర్యం కలగక మానదు. ఎందుకంటే పురుషులు, రోజూ ఒక ఆపిల్ తినడం కంటే ఒక క్యారెట్ తినడం వల్ల గొప్ప ప్రయోజనాలను పొందవచ్చు అంటారు.

పురుషులుతీసుకొనే ఆహారాల్లో మార్కెట్లో ఉండే అన్ని వెజిటేబుల్స్ లో కంటే క్యారెట్స్ లో అనేక ఆరోగ్యప్రయోజనాలున్నాయి. ఆ ప్రయోజనాలేంటని మనకు ఆశ్చర్యం కలగవచ్చు?క్యారెట్ లోని బీటాకెరోటిన్ స్త్రీలకు మాత్రమే కాదు, పురుషులకు కూడా అధిక ప్రయోజనాలను అంధిస్తుంది. ఆహారనిపుణల ప్రకారం, ఈహెల్తీ వింటర్ వెజిటేబుల్ ను కనీసం వారంలో రెండు సార్లు తీసుకోవాలని అంటున్నారు.

ఈ వింటర్లో ఎదురయ్యే అన్ని ఆరోగ్య సమస్యలను దూరంగా ఉంచే శక్తి సామర్థ్యం క్యారెట్స్ లో పుష్కలంగా ఉంది. క్యారెట్స్‌ను ముఖ్యంగా పురుషుల డైట్ లిస్ లో చేర్చుకోవడానికి ప్రధాన కారణాలేమిటి, వాటి ఆరోగ్యప్రయోజనాలేంటి అన్న విషయాన్ని తెలుసుకోండి. ప్రతి రోజూ క్యారెట్స్ ను తీసుకోవడం వల్ల పురుషులకు కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ ఉన్నాయి. ముఖ్యంగా, 30 ఏళ్ళ వయస్సు దాటిన పురుషులు వారి రెగ్యులర్ డైట్ లో క్యారెట్ ను తప్పనిసరిగా చేర్చుకోవాలి. కాబట్టి, పురుషులు డైట్‌లో క్యారెట్స్ తప్పనిసరి తీసుకోవాలి.

**వీర్యకణాలను మెరుగుపరుస్తుంది:** ఆరోగ్యనిపుణుల ప్రకారం క్యారెట్ లోని అనేక విటమిన్లు, మినరల్స్, కెరోటినాయిడ్స్ పురుషుల్లో వీర్యకణాల క్వాలిటీని మెరుగుపరచడానికి సహాయపడుతం దని చెబుతున్నారు. కాబట్టి, ఫ్యామిలీ కోసం ప్రయత్నించే వారు వారానికొకసారి క్యారెట్స్ జ్యూస్‌ను తీసుకోవాలి.

**జీర్ణక్రియ:** క్యారెట్స్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది . పురుషులు ఎవరైతే, జీర్ణక్రియ సమస్యలతో బాధపడుతు న్నారో వారు, వారి రెగ్యులర్ ఆహారంలో రోజుకు రెండు సార్లు క్యారెట్స్ ను జోడించండి.

**స్టొమక్ డిజార్డర్:** పురుషులకు క్యారెట్స్ చాలా ఆరోగ్యకరం. పురుషుల్లో వచ్చే అన్నిరకాల డిజార్డర్స్ ను క్యారెట్స్ నివారిస్తుంది. పురుషుల్లో గ్యాస్ట్రిక్ సమస్యను చాలా తేలికగా నివారిస్తుంది.

**కొలెస్ట్రాల్ తగ్గించుటకు:** పురుషులకు క్యారెట్ యొక్క బెస్ట్ బెనిఫిట్, వారిలో కొలెస్ట్రాల్ ను తగ్గించాడానికి సహాపడుతుంది. ప్రతి రోజూ డిన్నర్ తర్వాత ఒక గ్లాస్ క్యారెట్ జ్యూస్ ను తీసుకోండి.

**కళ్ళ ఆరోగ్యానికి :** పురుషులకు ఈ వింటర్ వెజిటేబుల్ యొక్క ముఖ్య ప్రయోజన కంటిచూపును మెరుగుపరుస్తుంది. కంటిచూపును మెరుగుపచడంతో పాటు దీర్ఘకాలిక చూపును మెరుగుపరుస్తుంది.

**గుండె ఆరోగ్యానికి :** గుండెను ఆరోగ్యంగా ఉంచి, గుండె వ్యాధులు రాకుండా కాపాడుతుంది. యారెట్ గుండెకు సంబంధించిన వ్యాధులను దూరం చేస్తుంది. గుండెల్లో మంటగా ఉంటే క్యారెట్‌ను ఉడకబెట్టండి. దానిని చల్లార్చిన తర్వాత ఒక కప్పు రసంలో ఒక చెంచా తేనెను కలిపి సేవించండి. దీంతో గుండెల్లో మంటగా ఉంటే అది మటుమాయం అవుతుంది.

**దంత సంరక్షణకు:** క్యారెట్ల జ్యూస్ వల్లా, క్యారెట్‌ను పచ్చిగా అలాగే తినడం వల్లా నోటి అల్సర్ నివారణ సాధ్య మవుతుంది. క్యారెట్, టమోటా, బత్తాయి పండ్ల రసాలను సమపాళ్ళలో తీసుకుని రెండు నెలల పాటు క్రమం తప్పకుండా వాడి నట్లయితే, నోటి అల్సర్‌నన పూర్తిగా నివారించవచ్చు.

**వ్యాధినిరోధక శక్తి పెంపునకు:** క్యారెట్‌లో రక్తహీనతను పోగొట్టే గుణం ఉంది. రక్తహీనతకు కూడా క్యారెట్ దివ్య ఔషధంగా పనిచేస్తుంది. అధిక పోషక విలువలుండటం వల్ల క్యారెట్‌లో రోగ నిరోధక శక్తి కూడా అధికంగానే ఉంటుంది. ఇందులోని రోగ నిరోధకశక్తి వలన కఠినమైన మొండి రోగాలు, దీర్ఘ వ్యాధులకు సైతం చెక చెప్పవచ్చునం టున్నారు డాక్టర్లు.

# పరకడుపున లీటరు నీళ్లు తాగితే...?

**నేటి** ఆధునిక యుగంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, ప్రకృతిలో చోటుచేసుకున్న మార్పులతో పాటు పలు కారణాల వలన మనలను పలు రకాలైన అనారోగ్యాలు వెన్నంటే వుంటాయి. అయితే ఎటువంటి ఆరోగ్య సమస్యలలైనా ఆదిలోనే హరించే దివ్యౌషధం మంచి నీళ్లే అని స్పష్టంగా చెప్పవచ్చు. ప్రతి రోజు ఉదయం పూట లీటరు మంచి నీళ్లు తాగితే పలు రోగాలు మటుమాయమవుతాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.

కార్యాలయాల్లో ఉద్యోగస్తులు రోజుకు తొమ్మిది, పది గంటల పాటు ఒకే సీట్లో కూర్చుని పనిచేస్తుంటారు. అటువంటి వారి పొట్టలో మందం చేరి, జీర్ణశక్తి 0తగ్గిపోతుంది. వారు ప్రతి రోజు ఉదయాన్నే మంచి నీళ్లు తాగితే, ఆ నీళ్లు పొట్టను క్లీన్ చేయడమే కాకుండా జీర్ణ శక్తిని మెరుగుపరుస్తాయి.


ఉదయం పూట వ్యాయామం చేసే అలవాటు ఉన్న వాళ్లు చాలా ఎనర్జీ కోల్పోతుం టారు. అటువంటి వాళ్లకు ఒక లీటర్ మంచి నీళ్లు శరీరానికి ప్రొటీన్స్ బాగా అందేలా చూస్తాయి.



కోల్పోయిన ఎనర్జీని తిరిగి తెస్తాయి. అంతకాదండోయ్ రక్తంలోని మలినాలను తరిమికొడ తాయి. వాతావరణ కాలుష్యం కారణంగా పలువురి చర్మ డల్‌గా తయారవుతుంది. అటువంటి వారు క్రమం తప్పకుండా రోజు లీటరు నీళ్లు తాగితే చర్మ మెరిసిపోతుంది. మితి మీరి బరువు పెరిగిన వాళ్లు ప్రతి రోజు పరకడుపున మంచి నీళ్ల తాగితే బరువు అతి సులభంగా తగ్గిపోతారు. ముఖ్యంగా ఇటీవల అత్యధిక సంఖ్యలో పురుషులు ఎదుర్కునే సమస్య కిడ్నీలో రాళ్ల.

ఈ సమస్యకు అసలైన మందు మంచి నీళ్లే అని వైద్యు లు తెలుపుతున్నారు. రోజూ లీటర్ మంచి నీళ్లు తాగితే కిడ్నీలో రాళ్లు చేతులు. ఇంత టి మేలు చేసే మంచి నీళ్లను తాగడం ఎవరూ మరువకండి.

# తలకు మసాజ్ వల్ల.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు



**హెడ్ మసాజ్:** తలకు మసాజ్ చేసుకోవడం లేదా చేయించుకోవడం వల్ల నేచురల్ గా విశ్రాంతి పొంద వచ్చు. మానసికంగా మరియు శారీరకంగా విశ్రాంతి పొందవచ్చు. తలకు మసాజ్ చేయించుకోవడం వల్ల మనస్సు మరియు శరీరం చాలా తేలికపడుతుంది. ఎక్కువ పనిచేసేవారు, ఉద్యోగులు పనిఒత్తిడితో ఒత్తిడి ఎక్కువైనప్పుడు తప్పనిసరిగా వారంలో ఒకసారి తలకు మసాజ్ చేయించుకోవడం మంచిదని నిపు ణులు చెబుతున్నారు. తలకు మసాజ్ చేయించు కోవడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుంది, తలలో రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది, బ్లడ్ ప్రెజర్ తగ్గిస్తుంది. ముఖ్యంగా జీవకణాలను మరియు నరా లను విశ్రాంతి పరుస్తుంది. =జూ్యా మీ=జు: పొట్ట ఉదర భాగంలో మసాజ్ చేయడం వల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు తలకు మసాజ్ చేయించుకోవడానికి స్పా లేదా సలూన్స్ కు వెళ్ళడం మంచిది. ఇంట్లో కూడా చేసుకోవచ్చు. అలా చేసుకోవడానికి చాలా సింపుల్ అండ్ ఈజీ టిప్స్ ఉన్నాయి ... 4-5 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వేడి చేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు, అందులో చేతి వేళ్ళు నూనెలో డిప్ చేసి తలకు పట్టించి మసాజ్ చేసుకోవాలి. లేదా గోరువెచ్చని నూనెలో కొద్దిగా కాటన్ బాల్ డిప్ చేసి తలకు మసాజ్ చేసుకోవాలి. బాడీ మసాజ్ వల్ల పొందే ఉత్తమ ఆరోగ్య ప్రయోజనాలు ఒత్తిడి లేదా తలలో ప్రెజర్ పాయింట్స్ వద్ద కొద్దిగా ప్రెస్ చేస్తూ సర్క్యులార్ మోషన్ లో మసాజ్ చేసుకోవడం మంచిది 5-10మసాజ్ చేసి, తర్వాత రెండు నిముషాలు విరామం తర్వాత తిరిగి తలకు మసాజ్ చేయాలి. తలకు మసాజ్ చేయడం వల్ల పొందే కొన్ని హెల్త్ బెనిఫిట్స్ ఈ క్రింది విధంగా...**మైగ్రేన్ తలనొప్పిని నివారిస్తుంది:** తలకు డీప్ గా హాట్ ఆయిల్ మసాజ్ చేసుకోవడం ల్ల మైగ్రేన్ సమస్యలను నివారిస్తుంది. రెండు వేళ్ళతో మసాజ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గిస్తుంది. నూనె గోరువెచ్చగా ఉన్నప్పుడు ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి.

**తలనొప్పి తగ్గిస్తుంది:** కొన్ని నేచురల్ రెమెడీస్ వల్లనే తలనొప్పిని తగ్గించుకోవచ్చు. అయితే తరచూ ఇబ్బంది పెట్టే తలనొప్పిని హెడ్ మాసాజ్ వల్ల మాత్రమే సాధ్యం అవుతుంది. హెడ్ మసాజ్ కు కొన్ని ప్రత్యేకమైన నూనెలో ఉపయోగించడం ల్ల కూడా నొప్పి తగ్గించడంతో పాటు, మనస్సు ఉపశమనం కలిగిస్తుంది.

**వెన్నునొప్పి నివారిస్తుంది:** హెడ్ మాసాజ్ వల్ల మెడ మరియు బ్యాక్ మజిల్స్ రిలాక్స్ అవుతాయి. దాని వల్ల నొప్పి నివారించబడుతుంది. వెన్ను నొప్పి తగ్గించు కోవడానికి. సలూన్ కు వెళ్ళడం మంచిది.

**నిద్రలేమిని నివారిస్తుంది:** రెస్ట్ లెస్ నైట్స్, లేదా నిద్రలేమి సమస్యలకు హెడ్ మసాజ్ చెక్ పెడుతుంది. గోరువెచ్చని నూనెతో సున్నితమైన హెడ్ మసాజ్ చేసుకోవడం వల్ల మంచిగా నిద్రపట్టడానికి సహాయ పడుతుంది.

**బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది:** ఆయిల్స్ తోటి తలకు మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ నరాలకు మెరుగ్గా ప్రవహిస్తుంది. దాంతో శరీరంలో కండరాలు రిలాక్స్ అవుతాయి. మరియు స్ట్రోక్ ను నివారించు కోవచ్చు. మనస్సు తేలికపడుతుంది.

**ఏకాగ్రత మెరుగుపడుతుంది:** పిల్లలు చదువులో ఏకాగ్రత లేనప్పుడు, వారికి సున్నితమైన ఆయిల్ హెడ్ మసాజ్ ఎందుకు ఇవ్వకూడదు. ఇది వారి మూడ్ ను మార్చుతుంది. చదువు మీద, ఆటల మీద ఏకాగ్రత పెరుగుతుంది.

**ఒత్తిడి తగ్గిస్తుంది:** తలకు గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తలకు చేతి వేళ్ళు ఒత్తుకుంటూ మసాజ్ చేసుకోవడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ఇది హైటెన్షన్ తగ్గిస్తుంది.

**శరీరంను పునరుజ్జీవింపచేస్తుంది:** తలకు మసాజ్ చేసుకోవడం వల్ల మొత్తం శరీరం యొక్క ఆరోగ్యాన్ని మరియు మనస్సును విశ్రాంతి పరుస్తుంది.దాంతో శరీరంను పునరుజ్జీవింపచేయడానికి సహాయపడు తుంది.

# 13 నుంచి రెవెన్యూ క్రీడలు: ఆర్డీవో



**టెక్కలి, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** జిల్లా కేంద్రం శ్రీకాకుళంలో వచ్చే నెల 13 నుంచి 15వ తేదీ వరకు రెవెన్యూ క్రీడలు నిర్వహించనున్నట్టు ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి తెలిపారు. గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమై క్రీడలు నిర్వహణ, కల్చరల్ ఈవెంట్స్‌పై సమీక్షించారు. జిల్లా కేంద్రంలో డిప్యూటీ కలెక్టర్ క్యాడర్ స్థాయి అధికారులతో ఈ రెవెన్యూ క్రీడలు ప్రారంభమవుతాయని వివరించారు. పెద్ద ఎత్తున ఆయా మండలాల నుంచి క్రీడాకారులు ఈ రెవెన్యూ క్రీడల్లో పాల్గొనే టట్లు చూడాలని రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ క్రీడలు. స్నేహ భావంతో జరిగేటట్లు చూడాలని ఆర్డీవో వారికి దిశా నిర్దేశించారు. ఆర్డీవోను కలిసిన వారిలో డీవీఎస్ఎన్ రాజు, నాయక్, లింగరాజు, రామారావు, నారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

**'క్రీడా పోటీలు విజయవంతం చేయాలి'**

పలాస : జిల్లా కేంద్రంలో డిప్యూటీ కలెక్ట ర్ కేడర్ స్థాయిలో వచ్చే నెల 13 నుంచి 15వ తేదీ వరకూ నిర్వహించనున్న రెవెన్యూ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని పలాస రెవెన్యూ డివిజన్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యుల బృందం కోరారు. ఈ మేరకు గురువారం పలాస ఆర్డీవో వెంకటేష్‌ను కలిసి మాట్లాడారు. ఈ పోటీల్లో పలాస డివిజన్ అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారని, విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు డీవీవీఎస్ఎన్ రాజు, నాయక్, లింగరాజు ఆర్.రామారావు,గిరిరాజు పాల్గొన్నారు.

## 14న జాతీయ లోక్ అదాలత్



**కదిరి, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** కేసుల సత్వర పరిష్కార మార్గమే లక్ష్యంగా మార్చి 14న జాతీయ లోక్ అదాలతను నిర్వహిస్తున్నామని, దాన్ని విజయవంతం చేయాలని న్యాయాధికారులు జయలక్ష్మి, లోకనాథం సూచించారు. స్థానిక కోర్టులో న్యాయవాదులు, బ్యాంక్ అధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నగదు వ్యవహారాలు, భార్యభర్తలు, రెవెన్యూ సమస్యలు, కార్మిక, చెక్‌బౌన్స, విద్యుత, నీటి బిల్లులు తదితర సమస్యలను ఈ లోకదాలత ద్వారా పరిష్కరించుకోవాలన్నారు.

# సహకార సంఘాల ఉద్యోగుల నిరవధిక సమ్మె



**రాయదుర్గం, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక పిలుపుమేరకు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ సహకార సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు రాయదుర్గంలో శుక్రవారం అనంతపురం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయం వద్ద సహకార సంఘాల ఉద్యోగులు సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి హనుమంత రెడ్డి, ఉపాధ్యక్షులు రమణారెడ్డి, మోహన మంగళం, డివిజన్ కార్యదర్శులు ఆంజనేయులు, రామాంజనేయులు, నారాయణస్వామి, నరసప్ప, పిఎసిఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు. వీరికి సీఐటీయూ, ఏఐటీయూసీ, సిపిఎం, సిపిఐ, ఏపీ రైతు సంఘం, ఏఐవైఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు.

# 23 నుంచి 27 వరకు రిలే నిరాహారదీక్షలు



**విజయనగరం,ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, మిగిలిన మినీ సెంటర్లను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.ఇందిరా, పార్వతీ పురం అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు అలివేలు, గౌరీమణి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ప్రాజెక్ట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇందిర మాట్లాడుతూ పేద గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు అంగన్వాడీవర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు అనేక సేవలు అంది స్తున్నారని, వీరికి వేతనాల పెంపు, తదితర సమస్యలు పరిష్కరించాలని 2023 డిశంబర్లో 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె ముగింపు సందర్భంగా నేటి నాయకులు హామీ ఇచ్చి కూటమి ప్రభుత్వంగా ఏర్పడిన తర్వాత కూడా అంగన్వాడీల వేతనాలు పెంచలేదని విమర్శించారు. అనేకమార్లు ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని, 2024 మార్చిలో అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేస్తామని జిఒ 8 ఇచ్చారని, అయితే నేటికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చట్టం అమలుచేయడానికి నిబంధనలు రూపొం దించక పోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. 2025 డిశంబర్ తర్వాత కొంత మంది రిటైర్మెంట్ అయ్యారని, కొంత మంది సర్వీసులో ఉండి మరణించారని వారికి ఎటువంటి బెనిఫిట్ రావడంలేదని తెలిపారు. అంగన్వాడీ వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలుకావడం లేదనీ, హెల్పర్ల ప్రమోషన్లో రాజకీయ జోక్యం వల్ల అర్హులు ప్రమో షన్లు కోల్పోతున్నారని దీన్ని వెంటనే అరికట్టాలని కోరారు. ప్రీస్కూల్ పిల్లలకు సాయం త్రం ఇస్తున్న స్నాక్స్‌ను నిలిపివేయడం దారుణమన్నారు. ఈ సమస్యలపై ఈనెల 23 నుంచి 27 వరకు రిలే నిరాహారదీక్షలు, ప్రాజెక్టు, జిల్లా స్థాయిల రిలే నిరాహార దీక్షలు, మార్చి 2న విజయవాడలో మహా ధర్నా జరగనుందని, కావున అంగ న్వాడీ వర్కరుల హెల్పర్లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా మార్చాలని, గ్రాట్యూటీ అమలుకు గైడ్‌లైన్స్ రూపొందించి, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అర్బన్, రూరల్ తేడా లేకుండా అందరికీ అమలు చేయాలని, హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలుచెయ్యాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలని, మేనెల అంతా వేసవి సెలవుల జిఒ వెంటనే ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్క రించాలని డిమాండ్ చేశారు లేకుంటే ఆందోళనను మరింత ఉధృత చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సెక్టార్ నాయకులు కె.రాజేశ్వరి, జ్యోతి, గౌరి, కృష్ణవేణి, సాయి, లక్ష్మి, చిన్నమ్ములు, టి.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తం: ఎస్పీ



**విజయనగరం క్రైం, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** జిల్లాలోని ప్రజలు అప్రమత్త తతో వ్యవహరిస్తే, సైబర్ మోసాల నుంచి రక్షణ పొందవచ్చునని ఎస్పీ దామో దర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సైబర్ మోసాల పట్ల అవగాహన, అప్రమత్తతే ఆయుధమని.. ఓటీపీలను, వ్యక్తిగత సమాచారం, పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ ఎత్తడం, అనుమానాస్పద లింక్‌లను ఓపెన్ చేయడం చేయరాదన్నారు. ఇటీవల ట్రాఫిక్ చలానా పేరుతో లింక్‌లు, ఏపీకే ఫైల్స్ పంపి అమాయక ప్రజలను సైబర్ నేర గాళ్లు దోచుకుంటున్నారని ఆయన తెలిపారు. మొబైల్ ఫోన్లకు కొన్ని లింకులు, క్యూఆర్ కోడ్స్, సందేశాలు, ఈ మెయిల్స్‌ని పంపి, వారి బ్యాంకు ఖాతాల సొమ్ము కాజేస్తున్నారన్నారు. సైబర్ నేరగాళ్లు వాట్సాప్ కాల్ చేసి 'మీరు మాదకద్రవ్యాల కేసులో ఇరుక్కున్నారు..

డిజిటల్ అరెస్టు చేస్తున్నాం.. ఎన్‌ఫోర్సుమెంటు, సీఐడీ, సీబీఐ అధికారులం' అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఎవరైనా ఈ తరహాలో కాల్స్ వస్తే 100/112కి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

# బావిలో చిరుత మృతదేహం




**రాయదుర్గం ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణ సమీపంలోని కొండపై ఏనుగుల బావిలో చిరుత మృతదేహం శుక్రవారం తెల్లవారుజామున స్థానికులకు కనిపించింది. కొండపై వాకింగ్కు వెళ్ళిన కొందరు చిరుత మృతదేహాన్ని ఏనుగుల బావిలో గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. జిల్లా అటవీ అధికారి, క్రింది స్థాయి అధికారులు చిరుత కళేబరాన్ని పోస్టుమార్టం చేసే సిబ్బంది రాయదుర్గం రానున్నారు. చిరుత ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించిందా లేదా ఎవరైనా చంపి మృతదేహాన్ని బావిలో పడవేశారా అను విషయాన్ని నిర్ధారించేందుకు చిరుత కళేబరాన్ని బొందనకల్ అటవీ ప్రాంతంలో పోస్టుమార్టం చేయనున్నారు.

## ఎమ్మిగనూరు ఏజీపీగా రసీదుల్లా నియమకం

ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది రషీదుల్లాను స్థానిక జూనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజిపి)గా ప్రభుత్వం నియ మించింది. శుక్రవారం జిల్లా కలెక్టర్ సిరి ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డికి రుణపడి ఉంటానని, కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో మున్సిపల్ న్యాయ సలహాదారిగా పని చేశారు. ఈ బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు.

# సొంతింటి కల నెరవేర్చుకుంటున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

## - సతీమణితో కలిసి సొంతింటికి భూమి పూజ



**హిందూపురం, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** హిందూపురం శాసనసభ్యులు, సినీ నటుడు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ సొంతింటి కల నెరవేర్చుకుంటున్నారు. శుక్రవారం సతీమణి వసుంధర దేవితో కలిసి ఎమ్మెల్యే బాలకృష్ణ సొంతింటి నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. హిందూపురంలో హ్యాట్రిక్ విజయంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నంద మూరి బాలకృష్ణ... ఇన్ని రోజులు అద్దె ఇంట్లోనే ఉంటున్నారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురంలో ఓ ఇంటి వాడవుతున్నారు. 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుసగా గెలిచిన ఎమ్మెల్యే బాలకృష్ణ.. నియోజకవర్గ పర్యటనకు హైదరాబాద్ నుంచి వచ్చి వెళుతుంటారు. అయినా నియోజకవర్గ ప్రజలు కానీ, కార్యకర్తలు, అభి మానులు... ఎమ్మెల్యే బాలకృష్ణ ఎప్పుడు హిందూపురం వచ్చిన అంతే ఉత్సాహంతో ఉంటున్నారు. ఇటీవల ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్యే బాలకృష్ణపై సంచలన ఆరోపణ చేశారు. హైదరాబాదులో ఉండే బాలకృష్ణ, హిందూపురంలో పరిపాలిస్తున్నారంటూ విమర్శించారు. వారు చేసిన కామెంట్స్ హిందూపురంలో ప్రకంపనలు పుట్టించాయి. ప్రత్యర్థులకు హిందూపురంలో తాను స్థానికుడిని కాదు అని చేస్తున్న వ్యాఖ్యలకు.. అవకాశం ఇవ్వకూడదని ఎమ్మెల్యే బాలకృష్ణ నిర్ణయించుకున్నారు. దీంతో హిందూపురం పట్ట ణంలో సొంతింటి నిర్మాణానికి సిద్ధమయ్యారు. హిందూపురం సమీపంలోని వన్నమ్మ కాలనీలో సర్వే నెంబర్ 445లో 81 సెంట్ల భూమిని ఎమ్మెల్యే బాలకృష్ణ కొనుగోలు చేశారు. ఆ స్థలంలో మూడంతస్తుల భవనంతో పాటు.. స్విమ్మింగ్ పూల్, ఆహ్లాద కరమైన ఉద్యానవనం, ఇతర సౌకర్యాలతో ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు సమాచారం. తమ అభిమాన నటుడు, హ్యాట్రిక్ విక్టరీ కొట్టిన ఎమ్మెల్యే బాలకృష్ణ కొత్త ఇల్లు ఎలా ఉంటుందో అని హిందూపురంలో ప్రతి ఒక్కరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



**పార్వతీపురం,ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** ప్రభుత్వ పథ కాలను ప్రజల్లోకి చేర వేయాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులేనని, అటువంటి ఉద్యోగులు, ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో సివిల్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కలెక్టర్ సమా వేశమయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. వీటిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఉద్యోగులకు ఏ రకమైన సమస్యలు ఉన్నా, సంకోచించకుండా నేరుగా తనను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. సమావేశం జరుగు తుండగానే, ఉద్యోగులు విన్నవించిన కొన్ని చిన్నపాటి సమస్యలకు కలెక్టర్ అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపారు. ఇతర సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పని ఒత్తిడికి గురవుతున్న గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల పని భారం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఐవీఆర్ఎస్ కాల్స్ పట్ల పునఃపరిశీలించాలని కోరగా, వాటిని పరిశీలించడం జరిగిందని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7న మహిళలతో ఆటలు, క్రీడలు, పాటలు వంటివి నిర్వ హించుకొని సన్మానం చేసు కునేందుకు ఆ రోజు అనుమతిని మంజూరు చేశారు. అనంతరం వివిధ ఉద్యోగ సంఘ నాయకులు జిల్లా కలెక్టరును దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ అధ్యక్షులు జివిఆర్ఎస్ కిషోర్, కార్యదర్శి కె.రంగాచారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఉద్యోగులకు అందిస్తున్న సహాయ సహ కారాలతో జిల్లాను అభి వృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. సమా వేశంలో ఎపి రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్య క్షులు గొట్టాపు శ్రీరామ్మూర్తి, లక్ష్మీకుమార్, యుటిఎఫ్ నాయకులు మురళీ మోహన్, పిఆర్‌టియు తవిటి నాయుడు, ఎపిటిఎఫ్ కూర్మినాయుడు, ఎస్‌టియు పురుషోత్తం, ట్రెజరి, కో-ఆపరేటివ్, వైద్య ఆరోగ్యం, పశు సంవర్ధక, క్లాస్ 4 యూనియన్ తదితర సంఘాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.కలెక్టర్‌కు యుటిఎఫ్ వినతిజిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యుటిఎఫ్ జిల్లా నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సివిల్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్య సంఘాల సమావేశం సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మురళీమోహన్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.భాస్కరరావు చెప్పారు. మధ్యాహ్న భోజన పథకం బియ్యం అనేక పాఠశాలల వద్దకు చేర్చడం లేదని, దీన్ని సరిచేయాలని కోరారు. నాడు-నేడులో భాగంగా మధ్యలో ఆగిపోయిన తరగతి గదుల నిర్మాణాలను, ఇతర మౌలిక సదుపాయాలు కల్పనను పూర్తి చేయాలని కోరారు. విద్యార్థుల సంఖ్య 45 దాటిన అన్ని ప్రాథమిక పాఠశాలలను మోడల్ ప్రాథమిక పాఠశాలలుగా మార్పు చేయాలన్నారు. పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమం నిర్వహణను ఉపాధ్యాయులకు భారం కాకుండా అవసరమైన నిధులను మంజూరు చేయాలని, ఉపాధ్యాయులపై ఒత్తిడి కలుగకుండా చూడాలని కోరారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఉన్నతీకరింపబడిన పండిట్, పిఇటి పోస్టులకు అర్హులైన ఉపాధ్యాయుల నుంచి స్కూల్ అసిస్టెంట్, పిడి ఉద్యోగోన్నతులు ఇవ్వాలని కోరారు.

# 30 గంటల దీక్షల పోస్టర్ ఆవిష్కరణ




**కాజులూరు, కరప, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** ఈనెల 23, 24 తేదీల్లో కలెక్టరేట్ వద్ద నిర్వహించే 30 గంటలు దీక్షను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్‌ను ఆవిష్కరించారు. గురు వారం స్థానిక అంబేద్కర్ భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎప 'కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.రాజశేఖర్, వల్లు రాజబాబు మాట్లాడారు. కూటమి పార్టీల అధినేతలు ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే కౌలు రైతులను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. తీరా అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్నా కౌలు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. గతంలో కౌలు రైతులకు ఉన్న సిసిఆర్‌సి చట్టాన్ని రద్దుచేసి కౌలు రైతులకు మేలు జరిగేలా 2011లో ఉన్న ఎల్ఇసి చట్టాన్ని తీసుకొస్తామని చెప్పారని అన్నారు. గత రెండేళ్ళుగా కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకంలో ప్రభుత్వ సాయాన్ని అందివ్వలేదన్నారు. తొల కరిలో నష్టపోయిన పంట నష్టం నేటికీ వేయ లేదని, అన్ని పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు ఇచ్చినా నేటికీ ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. ఈ నేపథ్యంలోనే కౌలు రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23, 24 తేదీల్లో 30 గంటల దీక్షను రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ దీక్షలో కౌలు రైతులు పెద్దఎత్తున పాల్గొని ప్రభు త్వానికి కనువిప్పు కల్పించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో సువారు గోవిందు, కురుపూడి భూచక్రం, పెద్దింశెట్టి త్రిమూర్తులు, నరాల శ్రీనివాసరావు, కట్ట దశరధుడు, పెద్దిన్‌చెట్టు కొండలరావు, కడలి గోవిం దు, మేడిశెట్టి రామారావు, వనం శ్రీనివాసరావు, పింకీ శ్రీనివాసరావు, కుప్పిశెట్టి తులసిరాజు పాల్గొన్నారు. అలాగే కరప మండలంలోని అరట్లకట్ట, కొంగోడు, కొరిపల్లి, గొడ్డటిపాలెం, నడుకుదురు గ్రామాల్లో రాజశేఖర్ పర్యటించారు. 30 గంటల దీక్షను జయప్రదం చేయాలని పోస్టర్‌ను అంటిం చారు. ఈ ప్రచార కార్యక్రమంలో నులుకర్తి వెంకట రమణ, మెరిగి శ్రీను, కందుల కాశీ విశ్వేశ్వరావు, పెంకే చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## దురంధర్ హీరోకి విచిత్రమైన పరిస్థితి




బాలీవుడ్ అతి పెద్ద బ్లాక్ బస్టర్ సాధించిన హీరో రణ్వీర్ సింగ్ విచిత్రమైన పరిస్థితిలో ఉన్నాడు. దురంధర్ 2 తర్వాత ఏం సినిమా చేస్తాడనే దాని మీద ఇప్పటికీ క్లారిటీ లేదు. డాన్ 3 వార్తలు ఏడాది కాలంగా చక్కర్లు కొడుతున్నాయి కానీ నిజంగా తెరకెక్కుతుందా లేదానే అనుమానాలు ఇంకా వీడలేదు. బడ్జెట్ ఇష్యూస్ వల్లే ఆపేశారని, కానీ ఇప్పుడు రణ్వీర్ మార్కెట్ పెరిగింది కాబట్టి తిరిగి పట్టాలు ఎక్కొచ్చని అంటున్నారు. కానీ అది జరిగేలా లేదు. దీనికన్నా ముందు శక్తిమాన్ సిరీస్ ని ఒక ప్యాన్ ఇండియా మూవీగా తీయాలనే ప్లాన్ ప్రాథమిక దశలోనే ఆగిపోయిందట. వర్కౌట్ కాదని భావించి పక్కన పెట్టారని అంటున్నారు. ప్రశాంత్ వర్మతో ప్లాన్ చేసుకున్న బ్రహ్మారాక్షస్ కూడా అంతా ఓకే అనుకున్నాక సెట్స్ కు వెళ్లకుండా ఆగిపోయింది. గేమ్ ఛేంజర్ కన్నా ముందు దర్శకుడు శంకర్ అపరిచితుడు హిందీ రీమేక్ ని రణ్వీర్ తో తీయాలని పెన్ స్టూడియోస్ తో ఒప్పందం చేసుకున్నారు. తీరా చూస్తే చరణ్ మూవీ ఫలితం లెక్కలను మార్చేసింది. పైగా అంత పాత సినిమాను ఇప్పుడు తీయడం లాభసాటి కాదని పక్కన పెట్టారు. ఇప్పుడు రణ్వీర్ సింగ్ చేతిలో ప్రళయ్ అనే మూవీ ఉంది. ముంబై బ్యాక్ డ్రాప్ లో జాంబీల నేపథ్యంలో సరికొత్తగా ఉంటుందని అంటున్నారు. జై మెహతా దర్శకత్వంలో భారీ స్కేల్ లో తెరకెక్కిస్తారని ఇన్ సైడ్ టాక్ దురంధర్ అంత పెద్ద విజయం సాధిస్తుందని ఊహించని రణ్వీర్ సింగ్ ఇప్పుడేం చేయాలనే దాని మీద తర్జన భర్జన పడుతున్నాడట. మొన్నటిదాకా ఫ్లాపులతో మార్కెట్ రిస్క్ లో పడితే ఇప్పుడు ఒక్కసారిగా డిమాండ్ పెరిగిపోవడం చూసి మాములు ఆనందంగా లేడు. దురంధర్ 2 కూడా విజయవంతమైతే పుష్ప., బాహుబలి, కెజిఎఫ్, కాంతార సరసన తన మూవీ నిలుస్తుంది. మూడో వేల కోట్ల వసూళ్లు కొల్లగొట్టిన ఫ్రాంచైజ్ హీరోగా అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు వస్తుంది. అందుకే దురంధర్ 2 రిజల్ట్ తర్వాతే కొత్త ప్రోజెక్టుల గురించి నిర్ణయం తీసుకుంటాడని వినికిడి. డాన్ 3 ఉంటుందా లేదానేది అప్పుడే తేలొచ్చు.

## ధనుష్‌ను ఆకాశానికెత్తేసిన మృణాల్



తమిళ స్టార్ హీరో ధనుష్, బాలీవుడ్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ మధ్య బంధం గురించి గత కొన్ని నెలలుగా ఎంత చర్చ జరిగిందో తెలిసిందే. ఈసారి వేలంటైన్స్ డేకి వీళ్లిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నట్లు కూడా ప్రచారం జరిగింది. కానీ ధనుష్‌తో ఎఫైర్ అంటూ వచ్చిన వార్తలన్నీ అబద్ధమని.. తమ పెళ్లి అని నమ్మిన వాళ్లందరూ వేలంటైన్స్ డేకి ఫూల్స్ డే చూస్తారని ఒక ఇంటర్వ్యూలో కామెంట్ చేసింది మృణాల్. ఐతే ధనుష్‌తో రిలేషన్‌షిప్ ఏమీ లేదని తేల్చేసింది కానీ.. అతడి మీద ఒక ఇంటర్వ్యూలో ప్రశంసల జల్లు కురిపించింది మృణాల్. తాను ధనుష్‌కు చాలా పెద్ద ఫ్యాన్ అని ఆమె వెల్లడించింది. తన పెర్ఫామెన్స్‌లు చూసి ఫిదా అయిపోయానని ఆమె పేర్కొంది. "ధనుష్ నటనలో ఒక ఇన్‌స్టిట్యూషన్ లాంటి వ్యక్తి. ఆయన కేవలం గొప్ప నటుడే కాదు.. మంచి సింగర్, సూపర్ డ్యాన్సర్, ఇంకా పాటలు కూడా రాయగలరు. అన్నింటికీ మించి డైరెక్టర్ కూడా. ఆయన చేయనిది ఏముంది? రాయన్, రాన్‌జానా, కెప్టెన్ మిల్లర్ లాంటి సినిమాలు చూసి ఆయనకు నేను పెద్ద ఫ్యాన్ అయిపోయా. అసురన్ సినిమాను ఎన్నిసార్లు చూశానో లెక్కలేదు. ధనుష్ సార్‌తో కలిసి సినిమాలో నటించేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. ధనుష్ సార్ ముంబయిలో 'తేరే ఇష్క్ మే' సినిమాలో నటిస్తున్నపుడు.. నేనే నా సినిమా 'సన్నాఫ్ సర్దార్-2' ప్రిమియర్‌కు ఆహ్వానించా. ఆయన వస్తారో లేదో అనుకున్నా. రావడంతో చాలా సంతోషించా. ఆయన నాకు మంచి ఫ్రెండ్" అని మృణాల్ పేర్కొంది. ఐతే ధనుష్‌కు తనకు మధ్య ఏమీ లేదని చెబుతున్నా.. ఇప్పటిదాకా కలిసి నటించని ఈ ఇద్దరూ ఇంత క్లోజ్ ఎలా అయ్యారన్నదే చాలామందికి సందేహం. మృణాల్ ఠాకూర్ ఈ ప్రశ్నకు మాత్రం సమాధానం ఇవ్వలేదు.


## తారక్, ప్రభాస్ ఇద్దరూ పునుగుల పిచ్చోళ్లే



టాలీవుడ్లో భోజన ప్రియులుగా కొందరు హీరోలకు పేరుంది. అందులో జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్‌ల పేర్లు ముందు వరుసలో ఉంటాయి. తనకు బిరియాని అంటే ఎంత ప్రేమో చాలా సందర్భాల్లో చెప్పాడు తారక్. అలాగే అతడికి చాలా ఇష్టమైన చిరు తిళ్లలో పునుగులు కూడా ఒకటి. వాటిని ఎంత ఇష్టంగా తింటానో తారక్ బయట పెట్టాడు. ఇక తాను బాగా తినడమే కాక.. అందరికీ మంచి ఫుడ్ పెడతాడని పేరున్న ప్రభాస్ సైతం పునుగులను చాలా ఇష్టపడతాడట. సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించిన 'కపుల్ ఫ్రెండ్లీ'ని ప్రమోట్ చేయడం కోసం ఆ టీంతో కలిసి ఒక చిట్ చాట్ వీడియో చేసిన ప్రభాస్.. అందులో తన పునుగుల ప్రేమ గురించి వెల్లడించాడు ప్రభాస్. ప్రతి ఊరూ ఒక స్పెషల్ ఫుడ్‌కు ఫేమస్ అయి ఉంటుందని.. అలా విజయవాడ పునుగులకు ఫేమస్ అని ప్రభాస్ అన్నాడు. తనకు చిన్నతనం నుంచి విజయవాడలో పునుగులు చాలా ఇష్టమని అతను వెల్లడించాడు. తన క్లోజ్ ఫ్రెండ్ అయిన యువి క్రియేషన్స్ అధినేత ప్రమోద్‌తో కలిసి తాను పునుగులను భలేగా ఎంజాయ్ చేసేవాడినని చెప్పాడు. ప్రమోద్ తండ్రి సాయంత్రాల్లో తనను, ప్రమోద్‌ను తన వెస్పా స్కూటర్ మీద కూర్చోబెట్టి తీసుకెళ్లి ఆ పునుగులు తినిపించేవాడని ప్రభాస్ చెప్పాడు. పునుగులు చాలా చోట్ల ఉండొచ్చని.. కానీ విజయవాడలో చిన్న చిన్నగా చేస్తారని.. ప్లేట్లో వాటి మీద చట్నీ వేసి ఇస్తారని.. ఆ టేస్టే వేరని ప్రభాస్ అన్నాడు. ఇలా చెబుతూ చెబుతూ.. ఇప్పుడు తనకు నోటిలో నీళ్లు ఊరిపోతున్నాయని.. పునుగులు తినాలని అనిపిస్తోందని ప్రభాస్ చెప్పడం విశేషం. హైదరాబాద్‌లో ఉన్నా సరే.. తనకు విజయవాడలో వెళ్లి పునుగులు తినాలనిపిస్తుందని.. షూటింగ్‌ల కోసం కార్లో వెళ్తూ ఉన్నపుడు అక్కడ ఆగి తినాలని అనుకుంటానని ప్రభాస్ చెప్పాడు. ఐతే చాలా వరకు తాను రాత్రిళ్లే ప్రయాణాలు చేస్తా కాబట్టి.. తాను విజయవాడకు వెళ్లే సమయానికి అక్కడ పునుగులు ఉండవని ప్రభాస్ ఒకింత బాధగా చెప్పుకుంది.




## తలవంచి క్షమాపణలు చెప్పిన రాజమౌళి తండ్రి




లెజెండరీ రైటర్, దర్శక ధీరుడు రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్.. ఒక స్టేజ్ మీద తలవంచి క్షమాపణలు చెప్పడం చర్చనీయాంశమైంది. మగధీర, ఈగ, బాహుబలి, భజరంగి భాయిజాన్, ఆర్ఆర్ఆర్ లాంటి మెగా బ్లాక్‌బస్టర్ మూవీస్‌కు కథ అందించి దేశ సినీ చరిత్రలోనే అత్యంత గొప్ప రచయితల్లో ఒకరిగా పేరు తెచ్చుకున్న విజయేంద్ర.. తాజాగా ఒక ఈవెంట్లో తన తాతలు, ముత్తాతలు చేసిన తప్పుల పట్ల పశ్చాత్తాపం వ్యక్తం చేస్తూ క్షమాపణలు చెప్పారు. చాన్నాళ్ల నుంచి తనలో ఒక బాధ గూడుకట్టుకుని ఉందని.. దాని గురించి మాట్లాడదామని ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్నానని.. ఇప్పుడు దాని గురించి మాట్లాడతానని విజయేంద్ర మొదలుపెట్టారు. తమది సంపన్న కుటుంబం అని వెల్లడించిన విజయేంద్ర ప్రసాద్.. తనతో పాటు జాన్ ఫ్రెడరిక్ సుందర్ రావు అనే దళిత కులానికి చెందిన కుర్రాడు కలిసి చదువుకున్నాడని.. బ్రిలియంట్ స్టూడెంట్ అయిన అతడికి తన తండ్రి ఆర్థిక సాయం చేశారని గుర్తు చేసుకున్నారు. ఐతే తన తాతలు, ముత్తాతలు మాత్రం వర్ణ వివక్షతో అనేక పాపాలు చేశారని ఆయనన్నారు. నోటితో చెప్పుకోలేని తప్పులు, పాపాలు వారి కాలంలో జరిగాయని.. వాటి విషయంలో తాను ఎంతో బాధ పడుతున్నానని విజయేంద్ర చెప్పారు. తాను ఆ పాపాల నుంచి దూరం జరగాలని అనుకోవట్లేదని.. వాటికి బాధ్యత వహించాలని అనుకుంటున్నానని.. ఎందుకంటే తన తాత ముత్తాతల ఆస్తులను తాను, తన కుటుంబ సభ్యులు అనుభవించారని ఆయన చెప్పారు. కాబట్టి ఆ పాపాలన్నింటికీ క్షమాపణ చెబుతున్నా అంటూ.. తలవంచి ఐదారుసార్లు క్షమాపణలు చెప్పారు విజయేంద్ర. ఈ సందర్భంగా గద్గద స్వరంతో మాట్లాడారు. ఉబికి వస్తున్న కన్నీళ్లను ఆపుకునే ప్రయత్నం చేశారు. ఆయన ఇంతగా ఎమోషనల్ అవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. విజయేంద్ర నుంచి ఊహించని ఈ చర్యతో సభికులందరూ ఆశ్చర్యపోతూ, ఆయన సంస్కారానికి చప్పట్లతో అభినందనలు తెలిపారు.



# బిజినెస్ న్యూస్



## ఏఐ వాడకపోతే.. ప్రమోషన్లు కట్: యాక్సెంచర్ వార్నింగ్




కృత్రిమమేధతో కంపెనీల్లో పని సంస్కృతి మారుతోంది. తమ సిబ్బంది ఏఐను అందిపుచ్చుకొని, మెరుగైన పనితీరు చూపించాలని సంస్థలు కోరుకుంటున్నాయి. తాజాగా యాక్సెంచర్ చేసిన వార్నింగ్ ఆ తరహాలోనిదే. సీనియర్ ఉద్యోగులు ఏఐ టూల్స్‌ను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని ఈ టెక్ సంస్థ సూచించింది. వాటి వినియోగం ఆధారంగానే లీడర్‌షిప్ రోల్స్ అందుకుంటారని, లేకపోతే ప్రమోషన్లు ఉండవని సంకేతాలు ఇచ్చింది. ఈ మేరకు సీనియర్ మేనేజర్లు, అసోసియేట్ డైరెక్టర్లకు కంపెనీ మెయిల్ చేసిందని మీడియా కథనాలు వెల్లడించాయి. కొంతకాలంగా యాక్సెంచర్ కృత్రిమ మేధ పై ప్రధానంగా దృష్టి సారించింది. ఏఐతో రీస్కిల్ చేయడం సాధ్యంకాని ఉద్యోగాలను తొలగించింది. 11వేల మందికి లేఆఫ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఈ హెచ్చరిక చేయడం గమనార్హం. ఇదిలా ఉంటే.. కంపెనీ ఏఐ ప్రణాళికలకు సిద్ధంగా లేనివారు.. స్వచ్ఛందంగా పదవీ విరమణ చేయొచ్చని గూగుల్ ఇప్పటికే తన ఉద్యోగులకు సూచించిన సంగతి తెలిసిందే. వారికి స్వచ్ఛంద నిష్క్రమణ ప్యాకేజీని ఆఫర్ చేసింది. మరోవైపు.. ఈ స్వచ్ఛంద నిష్క్రమణ అనేది గూగుల్ కే పరిమితం కాలేదు. ఇతర టెక్ సంస్థలు అమెజాన్, మెటా, మైక్రోసాఫ్ట్ ఇలాంటి ప్యాకేజీలను ప్రవేశపెట్టాయి. ఏఐని అందిపుచ్చుకునే విషయంలో మైక్రోసాఫ్ట్ తన సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లకు అల్టిమేటం ఇచ్చినట్లు కథనాలు వెలువడ్డాయి.

## 468 కిమీ రేంజ్ అందించే టాటా కొత్త కారు: ధర ఎంతంటే?





టాటా మోటార్స్ కొత్త పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్ట్‌ను అధికారికంగా లాంచ్ చేసింది. దీని ప్రారంభ ధరలు రూ. 9.69 లక్షల (ఎక్స్-షోరూమ్, ముంబై) నుంచి ప్రారంభమవుతాయి. టాటా పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్ట్‌లో ఒకే ఎలక్ట్రిక్ మోటారుతో జత చేసిన 40 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్ ఉంటుంది. ఇది ఒక ఫుల్ ఛార్జితో 468 కిమీ రేంజ్ అందిస్తుందని ఏఆర్ఏఐ సర్టిఫైడ్ చేసింది. అయితే రియల్ వరల్డ్ రేంజ్ 355 కిమీ వరకు ఉంటుందని సమాచారం. ఈ కారు 65 కిలోవాట్ ఫాస్ట్ ఛార్జర్ ద్వారా 26 నిమిషాల్లో 20 శాతం నుంచి 80 శాతం వరకు ఛార్జ్ చేసుకోగలదు. టాటా పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్ట్ ఫీచర్స్ విషయానికి వస్తే.. ఇందులో ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, ఇల్యూమినేటెడ్ ఛార్జింగ్ స్టేటస్ ఇండికేటర్, మూడు డ్రైవ్ మోడ్‌లు (ఎకో, సిటీ, స్పోర్ట్), డ్యూయల్ టోన్ డ్యాష్‌బోర్డ్, కొత్త విండో కంట్రోల్ బటన్లు, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, వాయిస్ అసిస్టెడ్ సన్‌రూఫ్, వైర్‌లెస్ ఆపిల్ కార్‌ప్లే ఆండ్రాయిడ్ ఆటో మొదలైనవి ఉన్నాయి. డిజైన్ పరంగా, రిఫ్రెష్డ్ ఫాసియా, చుట్టూ బూడిద రంగు బాడీ క్లాడింగ్, కొత్త ఎల్‌ఈడీ టెయిల్ లైట్స్, వెనుక భాగంలో ఎల్‌ఈడీ లైట్ బార్ ఉన్నాయి. మిగిలిన డిజైన్ దాదాపు సాధారణ ఏవీ పంచ్ మాదిరిగానే ఉంటుంది.

## లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నిన్నటి భారీ నష్టాల నుంచి బయటపడ్డాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రాణించడం గమనార్హం. ముఖ్యంగా పీఎస్‌యూ బ్యాంక్, మెటల్ స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. సెన్సెక్స్ ఉదయం 82,272.49 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,498.14) నష్టాలతో ప్రారంభమైంది. ఆపై లాభాల్లోకి వచ్చిన సూచీ.. ఇంట్రాడేలో 83,132.08 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 316.57 పాయింట్ల లాభంతో 82,814.71 వద్ద ముగిసింది. నిఫ్టీ 116.90 పాయింట్ల లాభంతో 25,571.25 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 91.02గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎన్టీపీసీ, ఎల్అండ్‌టీ, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ లాభపడ్డాయి. క్వాలిటీవాల్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఎటర్నల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.11 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5025 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.


## అమెరికా వ్యూహాత్మక కూటమిలోకి భారత్.. 'ప్యాక్స్ సిలికా'లో చేరిక



ఢిల్లీలోని ఏఐ ఇంపాక్ట్ సమిట్ వేదికగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఈ కూటమి (ఖుఇఞ ాఱశ్రీఱషa)లో చేరుతూ భారత్ సంతకం చేసింది. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, అమెరికా రాయబారి సెర్గియో గోర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంతకంతో కీలక ఖనిజాల ఉత్పత్తి, కృత్రిమ మేధ వంటి రంగాల్లో ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. దీనిపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. "ప్రపంచం భారత్‌ను విశ్వసిస్తోంది. మన దగ్గర నిపుణుల కొరత లేదు. ఇప్పుడు ప్యాక్స్ సిలికా లో చేరడం వ్యూహాత్మక ముందడుగు. సెమీకండక్టర్ల సరఫరా గొలుసు, చిప్ తయారీ వంటి రంగాలకు ఇది చాలా కీలకం. ఈ కూటమిలో చేరడంతో భారత ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ పరిశ్రమకు లబ్ధి చేకూరనుంది" అని వెల్లడించారు. అనంతరం సెర్గియో గోర్ మాట్లాడుతూ.. "రెండు దేశాల మధ్య విస్తృత అవకాశాలకు కొదవలేదు. పాక్స్ సిలికాలో భారత్ చేరడం కీలక పరిణామం" అని తెలిపారు. అంతేగాక, త్వరలోనే భారత ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖాముఖి భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఏంటీ ప్యాక్స్ సిలికా.. కృత్రిమమేధ పురోగతికి అవసరమైన సెమీ కండక్టర్ల సరఫరా గొలుసు భద్రత కోసం ఇతర దేశాలపై ఆధారపడకుండా ఉండేందుకు అమెరికా గతేడాది ఈ 'ప్యాక్స్ సిలికా' ప్రోగ్రామ్‌ను ఏర్పాటుచేసింది. ఇందులో ఆస్ట్రేలియా, గ్రీస్, ఇజ్రాయెల్, జపాన్, ఖతర్, దక్షిణ కొరియా, సింగపూర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, యూకే సభ్యదేశాలుగా ఉన్నాయి. భవిష్యత్తులో ఏఐ, సాంకేతిక వ్యవస్థల అభివృద్ధి కోసం విశ్వసనీయ దేశాలన్నీ కలిసి ఓ భాగస్వామ్య ప్రణాళికను రూపొందించడమే ఈ కూటమి లక్ష్యం. అరుదైన ఖనిజాల కోసం చైనాపై ఆధారపడటాన్ని తగ్గించడమే ప్రథమ ప్రాధాన్యంగా ఈ కూటమి ఏర్పడింది.

# కనీస వేతనంలో 23.7 శాతం పెంచిన పెట్రో

## ఈ శతాబ్దంలో ఇదే అత్యధిక పెంపు



బోగొటా : కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో గురువారం కనీస వేతనంలో 23.7 శాతం పెంచుతూ కొత్త డిక్రీపై సంతకం చేశారు. దేశంలోని అత్యున్నత న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాన్ని పెట్రో అమలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఇది మేము డిసెంబర్ 2025లో డిక్రీ చేసినది అదే. మేము వెనక్కి తగ్గలేదు. దీనిపై మేము సంతకం చేశాము. అది కౌన్సిల్ ఆఫ్ స్టేట్‌కు అందజేశాము. ఈ కనీస వేతనం పెంపు వల్ల గౌరవప్రదమైన జీవితాన్ని పొందుతారు. స్త్రీ, పురుష కార్మికులు తమ ఇళ్లకు అవసరమైన కనీస అవసరాలను తీర్చుకోవడానికి ఉప యోగపడుతుంది అని ఆయన అన్నారు. ఈ పెంపుదలతో ఆ దేశ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కాగా, ప్రభుత్వ అధికారులు, వ్యాపార సంఘాలు, కార్మిక సంఘాలతో కూడిన త్రైపాక్షిక కమిషన్ వేతన సర్దుబాటుపై ఒక ఒప్పందానికి రాకపోవడంతో గతేడాది డిసెంబర్‌లో పెట్రో కనీస వేతన పెరుగుదల 23.7 శాతంగా విధించింది. అంటే నెలకు రెండు మిలియన్ పెసోలుగా (సుమారు 546 డాలర్లు) కనీస వేతనంగా నిర్ణయించింది. ఇందులో రవాణా సహాయం కూడా ఉంది. ఈ కనీస వేతన పెంపుపై పెట్రో ప్రభుత్వం పరిపాలనా కోర్టును ఆశ్రయించగా.. కోర్టు కూడా వేతన పెంపుకు ఆదేశాలిచ్చింది. తాజాగా పెట్రో పెంచిన కనీస వేతన పెంపుదల ఈ శతాబ్ది కాలంలో ఇదే అతిపెద్ద వేతన పెరుగుదలగా రికార్డు సృష్టించింది. అయితే ఇరవై శాతం పైగా కనీస వేతనాన్ని పెంచినందుకు వ్యాపార సంఘాలు, పెట్రో నిర్ణయాన్ని విమర్శించారు. ఉపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని వారు హెచ్చరించారు.

# ఫ్లోరిడా ఎయిర్‌పోర్టుకు

## డొనాల్డ్ ట్రంప్ పేరు!



ఫ్లోరిడాలోని పామ్ బీచ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పేరు మారనుంది. దీనికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరును పెట్టనున్నారు. ఇందుకు సంబంధించిన బిల్లుకు రాష్ట్ర శాసనసభ ఆమోదం తెలిపింది. ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిశాంటిస్ త్వరలోనే దీనిపై సంతకం చేయనున్నారు. అనంతరం ఈ విమానాశ్రయం (ఠతీబఎజూ ఎరు మార్పునకు ఫెడరల్ ఏవియేషన్ ఆమోదం కూడా అవసరం. ట్రంప్ నివాసం 'మార్ ఎ లాగో'కు కొద్ది దూరంలోనే ఉన్న ఈ ప్రాంతం ఇసుక బీచ్‌లు, లగ్జరీ ఎస్టేట్‌లకు ప్రసిద్ధి. స్థిరాస్తి వ్యాపారంలో ఉన్న ట్రంప్‌నకు.. ఆయన పేరుతో ప్రపంచ వ్యాప్తంగా అనేక భవనాలున్నాయి. అయితే, అమెరికా లోని ప్రముఖ ప్రాంతాలకు తన పేరు ఉండాలని భావిస్తున్న ట్రంప్.. ఇందుకోసం చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. వాషింగ్టన్‌లోని కెనడీ స్మారక కాంప్లెక్స్ పేరును 'ట్రంప్-కెనడీ సెంటర్'గా మార్చేందుకు ఇప్పటికే ఆమోదం తెలిపారు. న్యూయార్క్ పెన్ స్టేషన్ (న్యూయార్క్‌లోని అతిపెద్ద రైలు, రోడ్డు కనెక్టివిటీ కేంద్రం)తోపాటు వాషింగ్టన్‌లోని డల్లెస్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులకు తన పేరు పెట్టేందుకు ప్రయత్నించినప్పటికీ తీవ్ర వ్యతిరేకత వచ్చినట్లు సమాచారం.

# భారత చమురు కొనుగోళ్లపై అమెరికా ప్రకటనపై

## ఘాటుగా స్పందించిన రష్యా



మాస్కో : చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేసిందన్న అమెరికా ప్రకటనపై రష్యా ఘాటుగా స్పందించింది. ఆ వార్తలను విశ్వసించేందుకు తగిన ఆధారం లేదని పేర్కొంది. రష్యా చమురు కొనుగోళ్లపై భారత్ తన వైఖరి మార్చుకుందని విశ్వసించేందుకు "ఎటువంటి ఆధారం" లేదని రష్యా విదేశాంగ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా బుధవారం తెలిపారు. ఈ కొనుగోళ్లు రెండు దేశాలకు ప్రయోజనకరంగా ఉంటాయని, అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌లో స్థిరత్వాన్ని కొనసాగించడంలో తోడ్పడతాయని పేర్కొన్నారు.

రష్యా ముడి చమురు దిగుమతిని నిలిపివేయడానికి భారత్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. స్వతంత్ర దేశాల నుండి ఆదేశాలను జారీ చేసే హక్కును లాక్కున్న అధ్యక్షుడు ట్రంప్, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోల వ్యాఖ్యల్లో కొత్తదనమేమీ లేదని అన్నారు. ఉక్రెయిన్, యూరోపియన్ మిత్రదేశాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో వారు శాంతి పరిష్కారాన్ని కోరుకోవడం లేదని అన్నారు. అయితే రష్యా ముడి చమురు సేకరణను నిలిపివేయడానికి కట్టుబడి ఉన్నామని వాషింగ్టన్ చేసిన వాదనను భారత్ ఇప్పటికీ ధృవీకరించలేదు లేదా తిరస్కరించలేదు.

# అణుస్థావరాలను బలోపేతం చేస్తున్న ఇరాన్



వాషింగ్టన్ : అమెరికాతో ఉద్రిక్తతల నేప థ్యంలో ఇరాన్ తన అణుస్థావరాలను బలో పేతం చేస్తోంది. ఇటీవల తీసిన కొన్ని ఉప గ్రహల ఛాయా చిత్రాలు ఈ విష యాన్ని వెల్లడిస్తున్నాయని వాషింగ్టన్ లోని ఇనిస్టిట్యూట్ ఫర్ సైన్స్ అండ్ ఇంటర్నేషనల్ సెక్యూరిటీ (ఐఎస్ఐఎస్) తెలి పింది. గతేడాది ఇజ్రాయిల్, అమెరికా చేసిన వైమానిక దాడుల్లో ధ్వంసమైన అణుస్థావ రాలను మర్మత్తులు చేయడం, బలోపేతం వంటి కార్యక్రమాలను ఇరాన్ నిర్వహిస్తుందని ఐఎస్ఐఎస్ వెల్లడించింది. ఇరాన్‌కు అత్యంత కీలకమైన సైనిక ప్రదేశాల్లో పార్చిన్ కాంప్లెక్స్ ఒకటి. రాజధాని టెహ్రాన్‌కు ఆగేయంగా 30 కిలోమీటర్ల దూరంలో ఈ కేంద్రం ఉంది. దీనితో పాటు ఇస్ఫహాన్ కాంప్లెక్స్, నటాంజ్ అణుస్థావరాలను ఇరాన్‌ను బలోపేతం చేస్తున్నట్లు ఉపగ్రహాల ఛాయా చిత్రాల పరిశీనల ద్వారా వెల్లడయిందని ఐఎస్ఐఎస్ తెలిపింది. ఒకవైపు ఇరాన్‌తో అణు కార్యాక్రమంపై ఒప్పందానికి చర్చలు జరుపు తామని చెబుతున్న అమెరికా.. మరోవైపు చర్చలు విఫలమయితే ఇరాన్‌పై సైనిక చర్యకు దిగుతామని హెచ్చరిస్తున్న సంగతి తెలిసిందే.

# అంటార్కిటికాలోని

## మంచు నీటిలో కెమేరాకు చిక్కిన షార్క్



మెల్‌బోర్న్: ప్రపంచంలోనే అత్యంత శీతలమైన ప్రాంతంగా భావించే అంటార్కిటికాలో షార్క్ ఉనికిని శాస్త్రవేత్తలు మొదటిసారిగా వీడియోలో నమోదు చేశారు. ఇప్పటివరకు అక్కడి మైనస్ డిగ్రీల చలిలో షార్క్‌లు జీవించలేవని శాస్త్రీయ ప్రపంచంలో సాధారణ అభిప్రాయం ఉండేది. ఈ అరుదైన ఫుటేజ్‌ను మిండేరూ-యుడబ్ల్యుఎ డీప్ సీ రీసెర్చ్ సెంటర్ పరిశోధకులు సేకరించారు. మూడు నుంచి నాలుగు మీటర్ల పొడవున్న భారీ షార్క్‌ను సౌత్ షెట్లాండ్ దీవుల సమీపంలో 490 మీటర్ల లోతులో గుర్తించారు. పరిశోధకుల ప్రకారం, ఆ ప్రాంతంలోని నీటి ఉష్ణోగ్రత కేవలం 1.27 డిగ్రీల సెల్సియస్ మాత్రమే ఉంది. రిమోట్-కంట్రోల్డ్ కెమెరాల సహాయంతో ఈ ఫుటేజ్‌ను రికార్డ్ చేశారు. "మేము షార్క్‌లను ఆశించి అంటార్కిటికాకు వెళ్లలేదు. అక్కడ షార్క్‌లు లేవనేది శాస్త్రీయ ప్రపంచంలో సాధారణ నియమం. కానీ మేము చూసింది చిన్న షార్క్ కాదు -ట్యాంక్‌లా బలమైన భారీ షార్క్" అని కేంద్ర డైరెక్టర్ అలాన్ జామిసన్ తెలిపారు. సముద్ర జీవశాస్త్రవేత్తలు ఈ జాతి 'స్లీపర్ షార్క్' కావచ్చని భావిస్తున్నారు. సముద్రపు లోతుల్లో తిమింగలాలు మరియు ఇతర సముద్ర జీవుల అవశేషాలను తినడం ద్వారా ఇవి తీవ్రమైన చలిలో మనుగడ సాగిస్తున్నాయని అంచనా వేస్తున్నారు. ఇలాంటి షార్క్‌లు ఈ ప్రాంతంలో చాలా కాలంగా ఉండి ఉండవచ్చని, అయితే కెమెరాలో చిక్కుకోవడం ఇదే మొదటిసారి అని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ అంటార్కిటికా సముద్ర జీవవైవిధ్యంపై ఉన్న ప్రస్తుత అవగాహనను మార్చే అవకాశముందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. భవిష్యత్‌లో మరిన్ని లోతట్టు పరిశోధనలు చేపట్టాలని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ పరిశోధనతో తీవ్రమైన చలి పరిస్థితుల్లో కూడా జీవులు ఎలా అనుకూలించ గలవో చూపించే కీలక ఆధారంగా నిలిచింది.

# కరాచిలో గ్యాస్ లీకేజీ అయి పేలుడు

## - 16 మంది మృతి




కరాచి : పాకిస్తాన్ కరాచిలో ఓ నివాస భవనంలో గురువారం ఉదయం గ్యాస్ లేకేజి కారణంగా పేలుడు సంభవించింది. ఈ పేలుడు వల్ల 16 మంది మంది మృతి చెందారు. మృతుల్లో చాలామంది చిన్నారులున్నారు. 14 మంది గాయాల పాల య్యారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసు అధికారి జామ్‌షెడ్ అషెర్ మాట్లాడుతూ.. 'ఓల్డ్ సోల్జర్ బజార్ ప్రాంతంలో ఉన్న భవనంలోని మొదటి అంతస్తులో ఈరోజు ఉదయం 4.30 గంటల సమయంలో పేలుడు సంభవించింది. ఈరోజు రంజాన్ మాసం ప్రారంభం కానుంది. అందుకే తెల్లవారు జామున ముస్లింలు సెహ్రీ (ఉపవాసం సందర్భంగా తెల్లవారుజామున తీసుకునే ఆహారం) సందర్భంగా అందరూ మేల్కొని ఉన్నారు. ఈ సమయంలోనే ఈ పేలుడు సంభవించింది' అని ఆయన అన్నారు.

కాగా, ఈ ఘటన గ్యాస్ లీకేజీ వల్లనే జరిగిందని ఓ పోలీసు అధికారి పేర్కొన్నారు. కరాచిలో గ్యాస్ కొరత తీవ్రస్థాయిలో ఉంది. చాలామంది తక్కువ ఆదాయం వస్తున్న వారు. తమ ఇళ్లల్లో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ సిలిండర్‌లను ఉపయోగిస్తున్నారు. సంఘటనా స్థలం నుంచి 14 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని పోలీస్ సర్జన్ డాక్టర్ సమయా సయ్యద్ ధృవీకరించారు. క్షతగాత్రులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ పేలుడు కారణంగా భవన నిర్మాణంలో ఒక భాగం కూలిపోయింది. రెస్క్యూ ఆపరేషన్స్ చేపట్టి.. ఘటనలో స్థలంలో ఇంకెవరి మృత దేహాలున్నాయేమోనని వెతుకుతున్నట్లు చీఫ్ ఫైర్ ఆఫీసర్ హుమాయున్ ఖాన్ అన్నారు. మృతుల్లో రెండేళ్లు నుంచి 17 ఏళ్ల మధ్య వయసు గల తొమ్మిది మంది పిల్లలున్నారు. గాయపడిన వారిలో కూడా ఏడుగురు పిల్లలున్నారు. కేవలం నెల రోజుల వ్యవధిలోనే కరాచిలో జరిగిన రెండవ అతిపెద్ద విషాదం ఇది. గత నెలలో సద్దార్ ప్రాంతంలోని హోల్‌సేల్ రిటైల్ మార్కెట్ అయిన గుల్ షాపింగ్ ప్లాజా బేస్‌మెంట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 79 మంది మృతి చెందారు. అనేక మంది గాయాలపాలయ్యారు.

# దౌత్యానికే ప్రాధాన్యత

## - ఇరాన్‌తో అణు ఒప్పందంపై వైట్ హౌస్ వెల్లడి



వాషింగ్టన్ డిసి : ఇరాన్‌తో అణు ఒప్పందంపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యూహాన్ని వైట్ హౌస్ ప్రకటించింది. ఇరాన్ విష యంలో తొలుత దౌత్యానికే తాము మొదటి ప్రాధాన్యత ఇస్తామని, అమెరికాతో ఒప్పం దం కుదుర్చుకోవడం ఇరాన్‌కే క్షేమమని పేర్కొంది. మరోవైపు అమెరికా ఇప్పటికే ఈ విషయంలో ఇజ్రాయిల్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతోం దని తెలిపారు. ఈ మేరకు మీడియా సమావేశంలో శ్వేతసౌధం సెక్రెటరీ కరోలిన్ లీవిట్ కీలక అంశాలపై మాట్లాడారు. 'ఇరాన్‌పై దాడి విషయంలో ఎవరి వాదనలు వారు చేయొచ్చు. కమాండర్-ఇన్-చీఫ్‌గా అధ్యక్షుడు ట్రంప్ గతంలో 'ఆపరేషన్ మిడ్‌నైట్ హామర్' చేపట్టి ఇరాన్ అణు కేంద్రాలను పూర్తిగా ధ్వంసం చేశారు. ఇరాన్ తన పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయి. ఇరాన్ విషయంలో నైనా లేదా మరే ఇతర దేశం విషయంలోనైనా దౌత్యమే మొదటి ప్రాధాన్యత అని అధ్యక్షుడు ఎప్పుడూ స్పష్టంగా చెబు తుంటారు. అధ్యక్షుడు ప్రస్తుతం చాలా మందితో మాట్లాడుతు న్నారు. ముఖ్యంగా తన జాతీయ భద్రతా బందంతో చర్చిస్తున్నారు. ఇరాన్ విషయాన్ని అధ్యక్షుడు అత్యంత సీరియస్‌గా తీసుకున్నారు.

అమెరికా, దేశ ప్రజలకు ఏది అత్యుత్తమ ప్రయోజనకరం అనే అంశంపై ఆయన లోతుగా ఆలోచిస్తున్నారు. దాని ఆధారంగానే సైనిక చర్యపై ఆయన ఒక నిర్ణయానికి వస్తారు' అని శ్వేతసౌధం సెక్రెటరీ కరోలిన్ లీవిట్ తెలిపారు.

# గ్రహాంతర వాసుల సమాచారం బహిర్గతం చేస్తా: ట్రంప్



అమెరికా ప్రభుత్వం వద్ద ఉన్న గ్రహాంతర వాసుల సమాచారాన్ని బహిర్గతం చేస్తామని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఏలియన్ల సమాచారం ఉన్న ప్రభుత్వ ఫైళ్లను గుర్తించి, విడుదల చేయాలని ఈ మేరకు ఫెడరల్ ఏజెన్సీలకు మార్గదర్శకాలు జారీ చేశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో గ్రహాంతర వాసుల సమాచారం గురించి మాట్లాడిన నేపథ్యంలో ట్రంప్ సమాఖ్య సంస్థలకు తాజాగా ఈ మార్గదర్శకాలు జారీ చేశారు. దశాబ్దాలుగా అనేకమంది అమెరికన్లు తమ ప్రభుత్వం వద్ద ఉన్న గ్రహాంతర జీవుల సమాచారాన్ని తెలుసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని ట్రంప్ అన్నారు. అందుకే వాటికి సంబంధించిన ముఖ్యమైన.. ఆసక్తికరమైన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో ఒబామా గ్రహాంతర వాసుల ఉనికి గురించి మాట్లాడుతూ ఓ రహస్య విషయాన్ని వెల్లడించారని ట్రంప్ మండిపడ్డారు. ఆయన అలా చేసి ఉండకూడదన్నారు. అయితే ఒబామా చెప్పిన రహస్యం ఏంటనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు.

ఒబామా ఏమన్నారంటే..?

గతవారం ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ఒబామా ఏదోఒక గ్రహంపై గ్రహాంతర వాసులు ఉండే విషయాన్ని తాను బలంగా నమ్ముతున్నానని అన్నారు. కానీ.. ఏలియన్స్‌ను అమెరికాలోని నెవాడలో ఉన్న అత్యంత రహస్య ప్రాంతం 'ఏరియా 51' (ూతీముఖ 51)లో యూఎస్ ప్రభుత్వం నిర్బంధించిందనే ఊహాగానాల్లో నిజం లేదని పేర్కొన్నారు.

# పెరూలో తాత్కాలిక అధ్యక్ష నియామకంపై విమర్శలు



పెరూ: దక్షిణ అమెరికా దేశం పెరూలో తాత్కాలిక అధ్యక్ష నియామకం వివాదానికి దారితీసింది. 83 ఏళ్ల జోస్ మరియా బాల్కాజార్‌ను తాత్కాలిక అధ్యక్షుడిగా నియమించగా, హక్కుల సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ నియామకం ముందస్తు ఎన్నికలు జరిగే వరకు సుమారు ఐదు నెలల కాలానికి మాత్రమే వర్తిస్తుంది. అవినీతి ఆరోపణలపై మాజీ అధ్యక్షుడు జోస్ జెరిను అభిశంసించిన తర్వాత బాల్కాజార్‌ను ఈ పదవికి ఎంపిక చేశారు. దీంతో గత దశాబ్దంలో పెరూకు ఇది ఎనిమిదవ అధ్యక్షుడు కావడం గమనార్హం. 2023లో బాల్య వివాహాల నిషేధంపై జరిగిన కాంగ్రెస్ చర్చలో బాల్కాజార్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు దారితీశాయి. "చిన్న వయస్సులోనే లైంగిక సంబంధాలు స్త్రీ మానసిక భవిష్యత్తుకు సహాయ పడతాయి" అని ఆయన వ్యాఖ్యానించినట్టు నివేదికలు వెల్లడించాయి.

# సబ్‌మెరైన్ల తయారీలో చైనా ముందంజ



న్యూయార్క్ : జలాంతర్గాముల నిర్మాణాన్ని చైనా గణనీయంగా పెంచిందని అమెరికా పరిశోధన సంస్థ ఐఐఎస్ఎస్ పేర్కొంది. తద్వారా సముద్ర జలాల్లో అమెరికాకు సవాళ్లు విసురుతోందని వెల్లడించింది. కొన్ని దశాబ్దాలుగా ప్రపంచ సముద్ర జలాలపై యూఎస్ అమెరికా ఆధిపత్యం చెలాయిస్తోంది. ఇప్పుడు ఆ ఆధిపత్యానికి చైనా సవాల్ విసురుతోంది. అణుశక్తి జలాంతర్గాముల తయారీలో ఆ దేశ అధ్యక్షుడు జింగ్‌పింగ్ వ్యూహాత్మకంగా దూసుకుపోవడమే ఇందుకు కారణం. గత ఐదేండ్లుగా ప్రపంచంలో అమెరికా సహా ఏ దేశానికి సాధ్యం కానీ స్థాయిలో చైనా సబ్‌మెరైన్లను తయారు చేస్తోంది. చైనా తన న్యూక్లియర్ సబ్‌మెరైన్ల తయారీని భారీగా పెంచిందని, ప్రస్తుతం అమెరికా కంటే వేగంగా వీటిని సముద్రంలోకి ప్రవేశపెడుతోందని అమెరికాకు చెందిన అంతర్జాతీయ వ్యూహాత్మక అధ్యయన సంస్థ (ఐఐఎస్ఎస్) నివేదిక పేర్కొంది. ఈ మేరకు 'మిలిటరీ బ్యాలెన్స్ 2025' పేరుతో నివేదికను విడుదల చేసింది.

# రాష్ట్ర గవర్నర్ కి ఆత్మీయ వీడ్కోలు

## నాలుగు రోజుల విశాఖ పర్యటన అనంతరం విజయవాడకు పయనం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 20 నేటి మనదేశమ్ :** నాలుగు రోజుల విశాఖ పర్యటన అనంతరం విజయవాడకు తిరుగు పయనమైన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు జిల్లా అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ, సిటీ పరేడ్ ఇతర కార్యక్రమాల నిమిత్తం విశాఖ పట్నంలో కొనసాగిన నాలుగు రోజుల పర్యటన అనంతరం ఆయన శుక్రవారం మధ్యాహ్నం 2.00 గంటల తర్వాత విజయవాడ తిరుగు పయనమయ్యారు. ఈ క్రమంలో విశాఖపట్నం ఎయిర్పోర్ట్ లో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీసీపీ మేరీ ప్రశాంతి, ఆర్డీవో సుధాసాగర్ వీడ్కోలు పలికారు.

# జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 20 వినతులు

## – జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 20 నేటి మనదేశమ్ :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 20 వినతులు స్వీకరించడమైనదని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం తన ఛాంబర్ లో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్నూ+=ూ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబం ధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించ్ఠ్c దుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 20 వినతులు స్వీకరించడం జరిగి నదని, అందులో ముఖ్యంగా భీమిలి జోన్ కు 01, మధురవాడ జోన్ కు 02, ఈస్ట్ జోన్ కు 02, సౌత్ జోన్ కు 03, నార్త్ జోన్ కు 06, పెందుర్తి జోన్ కు 01, అగనంపూడి జోన్ కు 01, గాజువాక జోన్ కు 04 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమ యంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్క రించాలని ఆదేశించడమైనదన్నారు.

పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

# కోట నరవ హైస్కూల్లో “ప్రామిస్ ఫర్ క్లీన్ వైజాగ్” కార్యక్రమం

## – జీవీఎంసీ అదనపు కమిషనర్ పి.నల్లనయ్య



**విశాఖపట్నం, ఫిబ్రవరి 20 నేటి మనదేశమ్ :** పరిశుభ్రతపై విద్యార్థులలో అవగాహన కార్యక్రమాలు కల్పించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య తెలిపారు. శుక్రవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జీవీఎంసీ పెందుర్తి జోన్ 88వ వార్డు పరిధిలోని కోటనరవ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రామిస్ ఫర్ క్లీన్ వైజాగ్ కార్యక్రమాన్ని జీవీఎంసీ ప్రజారోగ్య సిబ్బందిచే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్య క్రమంలో విద్యార్థులకు పరిశుభ్రత ప్రాముఖ్యత, వ్యర్థాలను తడి పొడి చెత్తగా వేరుచేసి డస్ట్ బిన్ లో వేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగిం దని తెలిపారు. పాఠశాల ఆవరణలో వ్యర్థాలు వేయకుండా పిల్లలకు అవగాహన కల్పించడం ద్వారా తమ నివాసాలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు దోహద పడుతుందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో పరిశుభ్రతపై బాధ్యతా భావం పెంపొందించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. అనంతరం పరిశుభ్రమైన విశాఖ నిర్మాణంలో తమ వంతు బాధ్యతను నిర్వహిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారన్నారు. తదుపరి క్లీన్ వైజాగ్ అంశంపై చిత్రలేఖన పోటీల నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరిశుభ్రతపై తమ ఆలోచనలను అనుగుణంగా విద్యార్థులు చిత్రాలను గీసి ప్రదర్శించారన్నారు. అలాగే క్లీన్ వైజాగ్ సందేశం తో ఏర్పాటు చేసిన సైన్ బోర్డుపై చేతి ముద్రలు వేసి పరిశుభ్రత వైజాగ్ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేశారన్నారు. తఈ



కార్యక్రమంలో కోట నరవ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు జీవీఎంసీ ప్రజా ఆరోగ్యపు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యం




**భీమునిపట్నం ఫిబ్రవరి 20 నేటి మనదేశమ్ :** వ్యక్తి వికాసానికి, రాష్ట్ర అభివృద్ధికి ప్రధమ మూలం విద్యేనని, విద్య తోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. కార్పొరేట్ పాఠశాలలో 25 శాతం ఉచిత సీట్లు కేటాయింపు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలోశు క్రవారం నూకరాజు పాల్గొని మాట్లాడారు. పేదలకు కూడా కార్పొరేట్ పాఠశాలలో విద్యను అభ్యసించే విధంగా కూటమి ప్రభుత్వం ఒక ప్రణాళికబద్ధంగా అడుగులు వేస్తుందని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాష్ట్రంలో విద్యా ప్రమాణాల మెరుగుకు నూతన ప్రణాళికతో అడుగులు వేస్తున్నారని తెలిపారు. అందులో భాగమే పేదలకు కార్పొరేట్ పాఠశాలలో 25 శాతం సీట్లు కేటాయింపు పథకమని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ విద్యార్థి తల్లిదండ్రులు వినియోగించుకోవాలని కోరారు. ఈనెల 20 నుండి ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం ఉచిత కోటా ప్రవేశాలకు సంబంధించి దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. మీకు ఏ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించాలని అనుకుంటున్నారో ఆయొక్క పాఠశాలకు వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని తల్లిదండ్రులకు సూచించారు. 1వ తరగతిలో చేరిన బాలబాలికలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. 2020, జూన్, 2 వ తేదీ నుంచి 2021, మే,31 మధ్యకాలంలో పుట్టిన పిల్లలకు ఇది వర్తిస్తుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా అధిక ప్రమాణాలతో కూడిన విద్యకు శ్రీకారం చుట్టారని అన్నారు.

ఈ కార్యక్రమంలో బండారు రమణ, నిమ్మకాయల భాస్కర్ రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మారోజు సంజీవ్ కుమార్, వియ్యపు అప్పలనాయుడు, చింతకాయల మూర్తి, ధోని తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప కళా గ్రామంలో ఫ్లీట్ రివ్యూ ప్రతినిధులు



**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 :** భారతీయ నౌకాదళం విశాఖపట్నంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూలో భాగంగా సంకల్ప కళా గ్రామంలో సహజరంగుల అద్దకం మీద కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 దేశాలకు సంబంధించిన సుమారు వందమంది పాల్గొన్నారు. నేవీ వెల్ఫేర్ అండ్ వెల్నెస్ అసోసియేషన్ ఈస్ట్ర న్ రీజియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సంకల్ప కళా గ్రామంలో తయారవుతున్న వివిధ చేతి వృత్తులను పరిశీలించారు. సహజ రంగులతో తయారయ్యే చేనేతలు లక్క బొమ్మలు, ఎద్దు గానుగ నేలను పరిశీలించారు. అలాగే సంకల్ప కళా గ్రామంలో సహజంగా పురాతన పద్ధతిలో తయారు చేస్తున్న పప్పు ధాన్యాలను విసరడం, దంచడం వంటి పనులను వారు కూడా చేసి ఆనందించారు. అనంతరం ఈ ప్రతినిధుల బృందం సహజరంగులతో టై అండ్ డై వర్క్ షాప్ లో పాల్గొని వివిధ రకాల ఆకృతల్లో దుస్తులను కట్టి రంగులు అద్దారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన కోలాటం, జానపద నృత్యంలో పాల్గొని సంతోషంగా గడిపారు. ఈ కార్య క్రమంలో ప్రధాన అతిధిగా భారత నావికాదళ అడ్మిరల్ సతీమణి త్రిపాఠి, తూర్పు నావికాదళ ప్రధాన అధికారి సతీమణి బల్ల తదితర ఉన్నతాధికారుల సతీమణులు పాల్గొన్నారు. వివిధ దేశాల నుంచి వచ్చిన సుమారు 60 మంది ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంకల్ప కళా గ్రామం తరపున జమీల్యా ఆకుల




కార్యక్రమాలను సమన్వయపరిచారు. ఈ కార్యక్రమంలో దాట్ల వర్మ, జర్నలిస్ట్ నాయకుడు డాక్టర్ ఎంఆర్ఎన్ వర్మ, పర్యావరణ ఉద్యమకారుడు రత్నం, ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి, తులసి నేచు రల్స్ అధినేత తూర్పాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 370 బిలియన్ డాలర్ల ఆరోగ్య రంగానికి యూనిఫైడ్ ఏఐ ప్లాట్‌ఫామ్

## – ఇండియా ఏఐ మిషన్‌కు అనుసంధానంగా టేక్ సొల్యూషన్స్ కీలక నిర్ణయం

## – సమగ్ర ఏఐ అందుబాటుతో ‘వికసిత భారత్’ దిశగా అడుగు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 20 నేటి మనదేశమ్ :** న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026 నేపథ్యంలో టేక్ సొల్యూషన్స్ లిమిటెడ్ సమగ్ర యూనిఫైడ్ ఏఐ ప్లాట్‌ఫామ్ అభివృద్ధికి వ్యూహాత్మక ప్రణాళికను ప్రకటించింది. ఆరోగ్య వ్యవస్థను ఆధునీకీకరించే లక్ష్యంతో రూపొందించిన ఈ వేదిక ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ ల్యాబ్‌లు, క్లినికల్ ట్రయల్ సంస్థలు, క్లినిక్‌లకు ఒకే డిజిటల్ మౌలిక వేదికగా పనిచేస్తూ ఏఐ పరిష్కారాలను సులభంగా వినియోగంలోకి తీసుకురావడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. టేక్ సొల్యూషన్స్ వ్యాపార పరిణామంలో ఈ ప్రణాళిక కీలక మలుపుగా నిలుస్తోంది. సమాజ ప్రయో జనాల కోసం ఏఐని కీలక అభివృద్ధి సాధనంగా మలచాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సంస్థ ఈ ప్రణాళికను రూపొందించింది. దేశం 370 బిలియన్ డాలర్ల ఆరోగ్య రంగం, 197 బిలియన్ డాలర్ల ప్రివెంటివ్ హెల్త్ కేర్ అవకాశాలపై దృష్టి సారిస్తున్న వేళ “సర్వజన హితాయ, సర్వజన సుఖాయ” అనే సమిట్ ప్రధాన భావాన్ని ఈ ప్లాట్‌ఫామ్ ప్రతిబింబిస్తోంది. ప్రతి పౌరుడికీ ఆధునిక సాంకేతికత ఫలితాలు అందేలా కంపెనీ దృష్టి పెట్టింది. ఆరోగ్య సేవల రంగానికి ఏఐ ప్రజాస్వామ్యీకరణ: ౖ డయాగ్నస్టిక్స్, పాథాలజీ ఆటోమేషన్: ప్రారంభ దశలోనే వ్యాధులను గుర్తించే సామర్థ్యాన్ని పెంచుతూ నిపుణుల కొరతను తగ్గించే దిశగా చర్యలు. క్లినికల్ డెసిషన్ సపోర్ట్ సిస్టమ్స్: డేటా ఆధారిత విశ్లేషణలతో వైద్యులకు నిర్ణయాల్లో సహాయం. ఆసుపత్రి వర్క్‌ఫ్లో, ఆపరేషనల్ ఆటోమేషన్: అధిక సంఖ్యలో ఉండే రోగులను సమర్థంగా నిర్వహిస్తూ ఖర్చులు తగ్గించే దిశగా చర్యలు. క్లినికల్ ట్రయల్ ఆప్టిమైజేషన్, పేషెంట్ డేటా ఇంటెలిజెన్స్. ప్రివెంటివ్ హెల్త్ కేర్, ప్రోయాక్టివ్ కేర్ విస్తరణ. ప్రభావం, సుస్థిర వృద్ధి దిశగా:

ప్రపంచ ఆరోగ్యరంగం టెక్నాలజీ ఆధారిత దిశగా వేగంగా సాగుతున్న వేళ 2030 నాటికి వైద్య రంగంలో అంతర్జాతీయంగా ఏఐ మార్కెట్ విలువ 180 బిలియన్ డాలర్లను దాటుతుందని అంచనాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత ఆరోగ్యరంగంలో ఏఐ ఆధారిత మార్పు లకు కీలక భాగస్వామిగా ఎదగాలని టేక్ సొల్యూషన్స్ లక్ష్యంగా పెట్టుకుంది. మెరుగైన క్లినికల్ ఫలితాల కోసం వివిధ ఆస్పత్రులు టెక్నాలజీపై ఖర్చులను భారీగా పెంచుతున్నాయి. పెద్ద స్థాయిలో అమలు చేయగల, వాస్తవ ప్రపంచంలో ప్రభావం చూపగల ప్లాట్‌ఫాంలకు ఈ పరిస్థితుల్లో విస్తృత అవకాశాలు కనిపి స్తున్నాయి. సమగ్ర ఏఐ మార్కెట్‌ప్లేస్ ద్వారా పెద్ద సంఖ్యలో వైద్య సిబ్బందిని అనుసంధానిస్తూ స్థిరమైన ఆదాయ వృద్ధి సాధించాలనే లక్ష్యంతో కంపెనీ ముందుకు సాగుతోంది. అదే సమయంలో ఇండియా ఏఐ మిషన్ కింద దేశ విస్తృత సాంఘిక ఆర్థిక అభివృద్ధి లక్ష్యాలు, సమ్మిళిత అభివృద్ధి, సాంకేతిక స్వావలంబన సాధించాలన్న లక్ష్యాలకు ఈ చర్య తోడ్పడుతుందని సంస్థ ఈ సందర్భంగా పేర్కొంది.

# ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ కప్ 2026లో రెండు కాంస్య పతకాలు గెలుచుకున్న గీతం విద్యార్థి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 20 నేటి మనదేశమ్ :** బి.టెక్ కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎస్. వీరేంద్ర , ఫిబ్రవరి 4 నుండి 8 వరకు న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ అరీనాలో జరిగిన 5వ ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్‌బాక్సింగ్ కప్ 2026లో రెండు కాంస్య పతకాలను గెలుచుకున్నాడు. ఈ టోర్నమెంట్‌లో దాదాపు పది దేశాల నుండి అథ్లెట్లు పాల్గొన్నారు. సీనియర్ విభాగంలో పోటీ పడిన వీరేంద్ర అంతర్జాతీయ మీట్‌లో రెండు పోడియం ఫినిషింగ్‌లను సాధించడానికి బహుళ రౌండ్ల ద్వారా ముందుకు సాగాడు. ఈ విజయాన్ని గుర్తుచేసుకుంటూ వీరేంద్ర మాట్లాడుతూ , “ఈ స్థాయిలో పోటీ పడటానికి నెలల తరబడి క్రమశిక్షణతో కూడిన తయారీ అవసరం. విద్యావేత్తలతో శిక్షణను సమతుల్యం చేసుకోవడం కష్టతరమైనది, కానీ అనుభవం నా దృష్టిని మరియు స్థితిస్థాపకతను బలపరిచింది. ఉన్నత స్థాయిలలో పోటీ పడాలని నేను ఎదురు చూస్తున్నాను” అని అన్నారు. అతనిని అభినందిస్తూ, క్యాంపస్ క్రీడా నాయకత్వం, విశ్వవిద్యాలయంలో పోటీ క్రీడలలో విద్యార్థుల భాగస్వామ్యానికి స్థిరమైన తయారీ మరియు బాధ్యతాయుతమైన ప్రాతినిధ్యం కేంద్రంగా ఉన్నాయని పేర్కొంది. అతని విజయం అన్ని విభాగాలలో విద్యార్థుల సాధన యొక్క కనిపించే నమూనాను కొనసాగిస్తుంది. రియా 36వ జాతీయ క్రీడల్లో సబూ స్వర్ణం గెలుచుకుంది మరియు తరువాత 61వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు మరియు వెండి పతకాలను సాధించింది. ఐశ్వర్యపిల్ల ఆసియా మరియు ఓషియానియా స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లలో పతకాలు సాధించింది. ఫెన్సింగ్‌లో, బి. పావని ూూూూ స్టేట్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్‌లలో పోడియం ఫినిషింగ్‌లను సాధించింది మరియు జాతీయ విశ్వవిద్యాలయ స్థాయి పోటీలలో ప్రాతినిధ్యం వహించింది. విశాఖపట్నం, హైదరాబాద్ మరియు బెంగళూరులోని దాని క్యాంపస్‌లలో, గీతం అథ్లెటిక్స్ ట్రాక్‌లు, ఫుట్‌బాల్ మరియు క్రికెట్ మైదానాలు, బ్యాడ్మింటన్ మరియు బాస్కెట్‌బాల్ కోర్టులు, టెన్నిస్ కోర్టులు, క్రికెట్ నెట్‌లు మరియు జిమ్‌లతో సహా ప్రత్యేక క్రీడా సౌకర్యాలను నిర్వహిస్తుంది. విద్యార్థులు గుర్తింపు పొందిన జిల్లా, రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ ఈవెంట్లలో పోటీ పడతారు. ఖేలో ఇండియా, జదీూజు నేషనల్స్ మరియు ౣూ×ఖ ఈవెంట్‌ల వంటి గుర్తింపు పొందిన పోటీలకు ప్రాతినిధ్యం వహించిన విద్యార్థులకు విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కోటా అడ్మిషన్లు మరియు స్పోర్ట్స్ స్కాలర్‌షిప్‌లను అందిస్తుంది . స్కాలర్‌షిప్‌లు హాస్టల్ మద్దతుతో పాటు 100% వరకు ట్యూషన్ ఫీజు మినహాయింపులను అందిస్తాయి మరియు విద్యా స్థితి మరియు నిరంతర భాగస్వామ్యానికి లోబడి పునరుద్ధరించబడతాయి. వీరేంద్ర డబుల్ కాంస్య పతకం, +×ూవీ విద్యార్థి అథ్లెట్ జాతీయ మరియు అంతర్జాతీయ పోడియం ముగింపులో తాజాది.

# తాగునీటి ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన.

**భీమునిపట్నం ఫిబ్రవరి 20 నేటి మనదేశమ్ :** తగరపువలస సత్యనారాయణ మెట్ట ప్రజల చిరకాల వాంఛ అయిన తాగునీటి సౌకర్యాన్ని మెరుగుపరిచే దిశగా భీమిలి నియోజకవర్గం 2వ వార్డులో కీలక అడుగు పడింది. శుక్రవారం ఉదయం సత్య నారాయణ మెట్ట ప్రాంతంలో జీవీఎం నిధులు 9.0 లక్షలతో స్థానిక కార్పొరేటర్ గాడు చిన్నికుమారి లక్ష్మి నాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ,...

మెట్ట ప్రాంత ప్రజలు నీటి కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,ఉ న్నతాధికారులతో చర్చించి ఈ ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు.నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేసి,ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఆమె హామీ ఇచ్చారు.

Edited, Printed, Published and owned by K.S. Ranga Sayi and published from 8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027 (A.P.) Printed at SKYLINE PRESS, D.N`•.8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027. (A.P) Ph: 0891-2531616, Email: netimanadesamvizag16@gmail.com